www.prajapaksham.in
# ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
శుక్రవారం | 10 | ఏప్రిల్ | 2026 పేజీలు : 8

## నిష్కలంక ప్రజా నాయకుడు
# మహ్మద్ రజబ్ అలీ
## -నేడు వర్ధంతి



సుదీర్ఘ కాలం ప్రజా ఉద్యమాలలో ఉండి ఆరు సార్లు శాసన సభ్యునిగా పనిచేసి తుది శ్వాస వరకు పేదల కోసమే పరితపించిన నిష్కలంక ప్రజా నాయకుడు మహ్మద్ రజబ్ అలీ. కమ్యూనిస్టు పార్టీలో పనిచేసి ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించిన మహ్మద్ రజబ్అలీ ఇప్పటి రఘునాథపాలెం పాపటపల్లి గ్రామంలో 1920 జనవరి ఒకటిన మహ్మద్ రజబ్అలీ జన్మించారు. విద్యాభ్యాసం తర్వాత ఉపాధ్యాయ వృత్తిని చేపట్టిన ఆయన కొద్ది కాలానికే రాజీనామా చేసి తెలుగు, ఉర్దూ అనువాదకునిగా హైదరాబాద్ ప్రభుత్వ ప్రెస్‌లో చేరారు. దానిని వదిలి తిరిగి గ్రామానికి చేరుకుని కర్ణంగా ప్రజా జీవితాన్ని ప్రారంభించిన రజబ్అలీ ఆనాటి తెలంగాణలోని పరిస్థితులను చూసి చలించిపోయారు. కర్ణంగా పనిచేస్తూనే ఆంధ్ర మహాసభలకు హాజరయ్యేవారు. ఆంధ్ర మహాసభకు సహకరిస్తున్నారన్న నేపంతో రజబ్అలీని మూడున్నర ఏళ్ల పాటు ప్రభుత్వం నిర్బంధించింది. జైలు నుంచి విడుదలైన తర్వాత ఖమ్మంలో జరిగిన ఆంధ్ర మహాసభలో ఆయన పాల్గొని ప్రత్యక్ష పోరాటాలకు నాయకత్వం వహించారు. నైజాం వ్యతిరేక పోరాటాలకు నేతృత్వం వహించిన మహ్మద్ రజబ్అలీ పలుసార్లు అరెస్టయి జైలు జీవితం గడిపారు. చారిత్రాత్మక కౌలుదారుల హక్కుల పోరాటానికి ఖమ్మం కేంద్రంగా మహ్మద్ రజబ్అలీ పోరాడారు. ఈ పోరాట ఫలితంగా ఖమ్మం తాలూకాలో 1.80 లక్షల ఎకరాల్లో 60వేల కుటుంబాలకు యాజమాన్య హక్కులు లభించాయి. 1967, 1972లో ఖమ్మం నియోజక వర్గం నుంచి శాసన సభ్యునిగా ఎన్నికయ్యారు. మహ్మద్ రజబ్అలీ ప్రత్యేక తెలంగాణ, ప్రత్యేక ఆంధ్రా ఏర్పాటు వాద ఉద్యమాలకు వ్యతిరేకంగా పనిచేశారు. 1970, 1980 దశకాల్లో ఖమ్మం తాలూకాలో జరిగిన మహత్తర భూ పోరాటాలకు కమ్యూనిస్టు పార్టీ నాయకునిగా పోరాడి వేలాది ఎకరాల ప్రభుత్వ, బంజర భూములను పేదలు పంపిణీ చేయడంలో రజబ్అలీ విశేష కృషి చేశారు. సుజాతనగర్ నుండి 1983, 1985, 1989, 1994 సంవత్సరాల్లో వరుసగా శాసనసభకు ఎన్నికై శాసనసభలో తన గళాన్ని వినిపించారు. సుజాతనగర్ నియోజక వర్గంలో ప్రతి గ్రామం, ప్రతి ఇంటితోనూ సన్నిహిత సంబంధాలు కలిగి ప్రజా సమస్యలపై అవగాహన కలిగిన మహ్మద్ రజబ్అలీ గిరిజన సమస్యలపై పోరాడి లంబాడోళ్ల రాందాస్‌గా కీర్తినొందారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యునిగా, రాష్ట్ర సమితి సభ్యునిగా, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షునిగా, శాసనసభ పక్ష నాయకునిగా, విప్‌గా, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించారు. ఖమ్మంజిల్లా రాజకీయాలలో మహ్మద్ రజబ్అలీది ఓ చెరగని సంతకం. నిత్యం ప్రజా సమస్యలపై పోరాడి హక్కులను సాధించిన ఆయన చిరస్మరణీయుడు. ఆయన వర్ధంతి సందర్భంగా నివాళులర్పిస్తూ

-ప్రజాపక్షం/ఖమ్మం

## సాగునీటి వనరుల
# విస్తృతికి కృషి

- -చివరి ఆయకట్టుకు సాగునీరు అందించే లక్ష్యం
- -కట్టలేరు కాలువల అభివృద్ధికి రూ.36.50 కోట్లు
- -మధిర నియోజకవర్గంలో పర్యటించిన భట్టి






ప్రజాపక్షం/ ఖమ్మం : వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని సాగునీటి వనరుల విస్తృతికి కట్టుబడి పనిచేస్తున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క తెలిపారు. వ్యవసాయ రంగ అభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని ఈ సందర్భంగా తెలిపారు. గురువారం మధిర నియోజక వర్గంలోని ముదిగొండ, ఎర్రుపాలెం మండలాల్లో ఆయన పర్యటించారు. ఎర్రుపాలెం మండలం బీమవరం గ్రామంలో రూ.36.5 లక్షల వ్యయంతో కట్టలేరు కాలువ

మిగతా 2లో..

# గోళ్లపాడులో ఇటుక బట్టీల దందా..!



- నిబంధనలు, వాల్టా చట్టానికి యథేచ్ఛగా తూట్లు
- విద్యుత్ చౌర్యానికి సైతం పాల్పడుతున్న నిర్వాహకులు
- కార్మికులకు కనీస సౌకర్యాలు కరువు
- చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం



ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ : ఖమ్మంరూరల్ మండలంలోని గోళ్ల పాడు గ్రామ పంచాయతీ పరిధిలో అనుమతులు లేకుండా ఇటుక బట్టీల దందా యథేచ్ఛగా కొనసాగుతోంది. సంబంధిత శాఖల అనుమతులు లేకుండానే నిర్వాహకులు ఇటుక బట్టీలను నిర్వహిస్తూ నిబంధనలను బేఖాతరు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటుక బట్టీల నిర్వహణలో భాగంగా నిబంధనలు వాల్టా చట్టానికి తూట్లు పొడుస్తూ అక్రమంగా కలప వినియోగం జరుగుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. పర్యావరణ నిబంధనలను ఉల్లంఘిస్తూ పెద్ద మొత్తంలో కలపను కాల్చడం వల్ల కాలుష్యం పెరుగుతోందని ఆవేదన వ్యక్తమౌతుంది. అంతేకాకుండా కొందరు నిర్వాహకులు విద్యుత్ చౌర్యానికి కూడా పాల్పడుతున్నట్లు ఆరోపణలు రావడం గమనార్హం. ఇది ప్రభుత్వనికి నష్టాన్ని

మిగతా 2లో..

# నిరంతర ప్రజా పోరాటాలకు ప్రతీక సిఆర్
-వర్ధంతి సభలో బాగం




8 లో

# పోరాటాలకు శ్రీకారం చుట్టిన మహోన్నత నేత సిఆర్
- సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా



సెంటర్ స్ప్రెడ్

# సాగునీటి వనరుల విస్తృతికి కృషి

(మొదటిపేజీ తరువాయి) అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశా రు. ఈ కాలువల ద్వారా 4,200 ఎకరాలకు సాగునీరు అందించేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఎర్రుపాలెం మండల రైతులు ఎదుర్కొంటున్న సాగునీటి సమస్యను పరిష్కరించేందుకు చివరి ఆయకట్టుకు నీటిని అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. మధిర నియోజక వర్గంలో ఉన్న కట్టలేరు, మున్నేరు, వైరా నది జలాలను సక్రమంగా వినియోగించుకోలేకపోయారని ఇప్పుడు ఆ నదుల జలాలను వినియోగించుకునేందుకు ప్రభుత్వం వివిధ ప్రాజెక్టులను చేపట్టిందన్నారు. ఎర్రుపాలెం మండంలో మూడవ జోన్ క్రింద సాగర్ ఆయకట్టు ఉండడంతో నీరు సరిగ్గా అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారని దీనితో జవహార్ లింక్ కెనాల్ ద్వారా వైరా నీటిని ఎత్తిపోసి సాగర్ ఆయకట్టును అనుసంధానం చేస్తామని భట్టివిక్రమార్క తెలిపారు. వ్యవసాయ అభివృద్ధితో పాటు ఉపాధి రంగాలపైన ప్రభుత్వం దృష్టిసారిస్తుందన్నారు. జూన్ రెండు నుంచి రాష్ట్రంలో 1.15 కోట్ల కుటుంబాలకు ఇందిరమ్మ బీమ అమలు చేస్తామని భట్టి విక్రమార్క తెలిపారు. ఇప్పటికే సన్న బియ్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్‌కార్డు, పింఛన్లు అందిస్తున్నామన్నారు. గ్యాస్ సిలెండర్‌కు సైతం రూ. 500 సబ్సిడీ ఇస్తున్నామని ఆయన తెలిపారు.

**విద్యార్థుల అభ్యున్నతికి కృషి...**

విద్యార్థుల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉంద న్నారు. ఎర్రుపాలెం, బోనకల్ మండలాల్లో విద్యార్థులకు విక్రమార్క సైకిళ్లను పంపిణీ చేశారు. బోనకల్ మండలంలో 11 పాఠశాలల్లోని 777 మందికి ఎర్రుపాలెం మండలంలో 648 మంది విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా విక్రమార్క మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివితే సమాజానికి ఉపయోగపడతారని ఉన్నత స్థానానికి చేరడం ద్వారా మెరుగైన సమాజం రూపుదిద్దుకుంటుందన్నారు. పేదరికం కారణంగా విద్యలో ఎవరు వెనకబడకూడదనే లక్ష్యంతో అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యాబోధనకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుందన్నారు. విద్యార్థుల భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా విద్యాలయాల నిర్మాణం జరుగుతుందని ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు, మోడల్ పాఠశాలలు నిర్మిస్తున్నామన్నారు. అదేవిధంగా ముదిగొండ మండలంలో నిర్మిస్తున్న 30 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సిపి సునీల్ దత్, హస్తకళల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ నాయుడు సత్యనారాయణ, నీటిపారుదల శాఖ ఎస్ఈ వసంతి, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గోల్లపాడులో ఇటుక బట్టీల దందా..!



(మొదటిపేజీ తరువాయి)

కలిగించడమే కాకుండా చట్ట విరుద్ధ చర్యగా నిలుస్తోంది. ఇటుక బట్టీల వద్ద పని చేస్తున్న కార్మికుల పరిస్థితి మరింత దయనీయంగా ఉంది. కనీస సౌకర్యాలు లేకుండా వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తాగునీరు, నివాస వసతి, భద్రత వంటి ప్రాథమిక అవసరాలు కూడా అందుబాటులో లేవు. కానీ ఇంతలా అక్రమాలు జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికార యాంత్రాంగం చోద్యం చూస్తోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వెంటనే చర్యలు తీసుకుని అక్రమ బట్టీలను నిలినివేయాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

**బూడిదలో కార్మికుల కష్టాలు...**

ఇటుక బట్టీలలో పనిచేసే కార్మికుల కష్టాలు వర్ణనాతీతంగా మారాయి. కనీసం నిలువ నీడ సైతం లేని పరిస్థితుల్లో వారు కొట్టుమిట్టాడుతున్నారు. ఎర్రటి ఎండలో పనిచేస్తూ, మంచినీళ్ల కోసం సైతం అలమటించాల్సిన దారుణ పరిస్థితి నెలకొంది. బట్టీల వద్ద ఏర్పాటు చేసిన పిట్టగూళ్లను తలపించే తాత్కాలిక నివాసాలలో కుటుంబాలతో కలిసి జీవనం సాగిస్తున్నారు. తాగునీరు, పారిశుద్ధ్యం, ఆరోగ్య సదుపాయాలు వంటి ప్రాథమిక అవసరాలు కూడా అందుబాటులో లేకపోవడం కార్మికులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. ఇటుక బట్టీల వద్ద పని చేస్తున్న చిన్నారుల పరిస్థితి మరింత ఆందోళన కలిగిస్తోంది. చిన్నారుల విద్య బట్టీల బూడిదలో కలిసిపోతుండటం భవిష్యత్తుపై అనిశ్చితిని మిగులుస్తోంది.

ఒక వైపు అధికారులు, మరోవైపు కార్మిక సంఘాలు కేవలం పేపర్ ప్రకటనలు, మీటింగులకు మాత్రమే పరిమితమవుతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇక్కడి పరిస్థితిని ప్రత్యక్షంగా చూస్తేనే కార్మికులు దయనీయ స్థితి అర్థమవుతుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**నిబంధనలు ఇలా...**

ఇటుక బట్టీలు నిర్వహించాలంటే సంబంధిత శాఖల నుంచి తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలి. అలాగే పర్యావరణ అనుమతి(పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్) లేకుండా బట్టీలు ఏర్పాటు చేయరాదు. వాల్టా చట్టం ప్రకారం అక్రమంగా చెట్లు నరికివేసి కలపను వినియోగించడం నేరంగా పరిగణించబతుంది. విద్యుత్ వినయోగం కోసం అధికారిక మీటర్ అనుమతి తప్పనిసరి. లేకుంటే విద్యుత్ చౌర్యం చట్ట విరుద్ధ చర్యగా భావించబడుతుంది. కార్మికులను తాగునీరు, నివాసం, పారిశుద్ధ్యం, భద్రత వంటి కనీస సౌకర్యాలు కల్పించడం నిర్వాహకుల బాధ్యత. చిన్నారులను పనిలో పెట్టడం చైల్డ్ లేబర్ చట్టం ప్రకారం నేరం. పర్యావరణానికి హాని కలగకుండా నిర్దిష్ట దూరం, భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలి. అయితే ఈ నిబంధనల్లో చాలా వరకు పాటించుకుండా బట్టీలు నిర్వహిస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇలా ఏర్పాటు చేసిన ఇటుక బట్టీలు రైతు బంధు పొందుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తుండటం గమనార్హం.

**పరిశీలించి చర్యలు తీసుకుంటా...**

**ఇంచార్జ్ ఎంపిడీఓ, శ్రీదేవి**

అక్రమంగా ఇటుక బట్టీలు నిర్వహిస్తున్న విషయం ఇప్పటివరకు నా దృష్టికి రాలేదు. ఈ విషయంపై పూర్థిస్థాయిలో పరిశీలన చేపట్టి, నిబంధనలు ఉల్లంఘించినట్లయితే తగిన చర్యలు తీసుకుంటాను.

# 14 నుండి మున్సిపల్ కార్మికుల నిరవధిక సమ్మె

**ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట**





ప్రజాపక్షం/కల్లూరు: ఏప్రిల్ 13వ తారీకు లోపు పెండింగ్‌లో ఉన్న ఎనిమిది నెలల వేతనాలను చెల్లించని యెడల కల్లూరు మున్సిపల్ కార్మికులు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె చేయనున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు వెల్లడించారు. గురువారం కల్లూరు మున్సిపల్ కార్మికులతో సమావేశం అనంతరం 14 వ తారీకు నుండి చేయవలసిన సమ్మె నోటీసును మున్సిపల్ కార్మికులతో కలిసి మున్సిపల్ చైర్మన్, మేనేజర్లకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ ఏర్పడిన నుండి కేవలం రెండు నెలల వేతనాలు మాత్రమే చెల్లించారని, గత ఎనిమిది నెలల నుండి వేతనాలు పెండింగ్లో ఉన్నప్పటికిని ఇంతవరకు చెల్లించకపోవడం దురదృష్టకరమన్నారు. ఐదు నెలలు పెండింగ్లో ఉన్న సమయంలో డిసెంబర్ రెండవ తేదీన ఎలా అయితే ఆధ్వర్యంలో నిరవేదిక సమ్మె చేస్తామని నోటీసు ఇచ్చినప్పుడు కేవలం రెండు నెలల జీతం మాత్రమే చెల్లించారన్నారు. 8 నెలల వేతనం లేక కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు. ఇంటి రెంట్లు, కిరాణం, నిత్యవసర వత్తులు, మందులు తదితర వాటికోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అప్పులు కూడా పుట్టడం లేదని, అధిక వడ్డీలకు తెచ్చిన మరల చెల్లించే పరిస్థితి లేక కొత్త అప్పు పుట్టక ఆర్థిక పరిస్థితులలో కొట్టుమిట్టాడుతున్నారన్నారు. కనుక ఇప్పటికైనా స్పందించి వారికి రావలసిన ఎనిమిది నెలల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. 14వ తేదీన అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇవ్వడంతో సమ్మె ప్రారంభమవుతుందని ఈ లోపులోనే జీతాలు చెల్లించి సమ్మె జరగకుండా కృషి చేయాలన్నారు. పారిశుద్ధ కార్మికులకు ఇవ్వవలసిన సబ్బులు, బూట్లు, కొబ్బరి నూనె, గ్లౌజులు వెంటనే ఇవ్వాలన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కూడా శాలరీతో పాటు చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గాదె లక్ష్మీ నారాయణ, రాష్ట్ర సమితి సభ్యులు నిమ్మటూరి రామకృష్ణ, ఉపాధ్యక్షులు వేము రాంబాబు, తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ అవుట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బుర్రి ఉపేందర్, నకిరికంటి కృష్ణ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాయపూడి శ్రీను, కల్లూరు మున్సిపల్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఓడల కృష్ణ, సయ్యద్ వజీర్ మియా, బాధ్యులు ప్రకాష్, ప్రవీణ్, సుధాకర్, మణిరాజు, నాగరాజు, చిన్న , గొల్లమందల యశోద, కే అంజలి, తదితరులు పాల్గొన్నారు.

# చిన్న, సన్నకారు రైతులకు నష్టం చేస్తున్న అధికారులు

-నీటి శుద్ధి కర్మాగారంలో వివాదం

-సమస్యను తక్షణం పరిష్కరించండి : సిపిఐ, రైతు సంఘం



ప్రజాపక్షం/ఖమ్మం : ఖమ్మంలో ఏర్పాటు చేయనున్న నీటి శుద్ధి కర్మాగార నిర్మాణానికి సంబంధించి అధికారుల తీరు వివాదాలకు దారి తీస్తుంది. భూ సేకరణ ప్రక్రియలో తీవ్ర పక్షపాతం చోటు చేసుకుంటుందని దీనితో చిన్న, సన్నకారు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్న ఆవేదన వ్యక్తమవుతుంది. అధికారులు కావాలని ధనిక రైతులను వదిలి పేద రైతులకు నష్టం చేసేవిధంగా ఇంజనీరింగ్ అధికారులు వ్యవహరిస్తున్నారని పేద రైతులు ఆరోపిస్తున్నారు. కొంత మంది వ్యక్తులు రాజకీయంగా అధికారులను ప్రభావితం చేస్తూ తమ భూములను రక్షించుకునే క్రమంలో పేదల భూములకు ఎసరుపెడుతున్నారని ఒక ఇరిగేషన్ అధికారి బంధుప్రీతితో తమ బంధువులకు సంబంధించిన భూములను రక్షించే క్రమంలో పేద, బలహీన వర్గాల రైతులను ఫణంగా పెడుతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. చాలా మంది ఆడపిల్లలకు కట్నంగా ఈ భూములను ఇచ్చారని ఇప్పుడు ఆ భూములను తీసుకుంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. భూ సేకరణలో పారదర్శకత లేని కారణంగా సామాన్యులు బలవుతున్నారని వారు తెలిపారు.

**సమస్యను తక్షణం పరిష్కరించండి : సిపిఐ, రైతు సంఘం**

ప్రభుత్వం వెంటనే భూ సేకరణలో జరుగుతున్న తప్పిదాలను సవరించి పేద రైతులకు న్యాయం చేయాలని సిపిఐ, రైతు సంఘం నేతలు డిమాండ్ చేశారు. పక్షపాత వైఖరితో కొందరు అధికారులు వ్యవహరించడంతో నీటిశుద్ధి కర్మాగార వ్యవహారం వివాదంగా మారిందని వారు తెలిపారు. సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు దొండపాటి రమేష్, కొండపర్తి గోవిందరావు నేతృత్వంలో గురువారం భూములను పరిశీలించారు. అధికారుల తప్పిదాలు సరి చేసుకోవాలని ఇదే రీతిగా వ్యవహరిస్తే ఆందోళన తప్పదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్, జిల్లా కౌన్సిల్ సభ్యులు వరదా నర్సింహారావు, కాంగ్రెస్ నాయకులు బొమ్మిశెట్టి రమేష్, ఆ ప్రాంత రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అక్షరమే ఆయుధంగా మలుచుకుని ఎదగాలి

**- డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క**



ప్రజాపక్షం/బోనకల్ : అక్షరమే ఆయుధంగా మలుచుకుని తెలంగాణ బిడ్డలు చదువుకుని బాగా ఎదగాలని, ఏ ఆయుధం తెలంగాణ బిడ్డలను నిలబెట్టలేదని కేవలం అక్షరం ద్వారానే సమసమాజం, అంతరాలు లేని ఆదర్శ సమాజం విద్యాద్వారానే సాధ్యమవుతుందని డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క స్పష్టం చేశారు. గురువారం ఆయన బోనకల్ మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుందని, ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే ద్వారా కూడా స్పష్టమైందని తెలిపారు. విద్యార్థులకు రానున్న జూన్ 2 నుంచి అల్పాహారం పథకం ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. రాష్ట్రంలో పుట్టిన బిడ్డలకు ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్‌తో విద్యను బోధించేందుకు రాష్ట్రంలో ఒకేసారి 100 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణం ప్రారంభించామని తెలిపారు. అన్ని వర్గాల విద్యార్థులు ఒకే చోట చదువుకుని ఒక వసుదైక కుటుంబ భావన ఏర్పాటు చేసేందుకు ఈ యంవ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలకు పేద, మధ్య తరగతి వర్గాల ఫీజుల పేరిట చేసే ఖర్చును ఆదా చేసి ఆయా కుటుంబాలను ఆర్థికంగా అభివృద్ధి పర్చడంతో పాటు, పేద మధ్యతరగతి వర్గాలకు ఉచితంగా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. పిల్లలు బాగా చదుకునేందుకు ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో తనకు తెలిసిన మిత్రులతో మాట్లాడి అమ్మ ఫౌండేషన్ ద్వారా మధిర నియోజకవర్గంలోని బోనకల్, ఎర్రుపాలెం మండలాల్లో ని విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లు పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు డిప్యూటీ సిఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల కలెక్టర్ శ్రీజ, రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మధు, ఎఎంసి చైర్మన్ బండారు నర్సింహారావు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రం పరిశీలన





ప్రజాపక్షం/వైరా: వైరా మున్సిపాలిటీ పరిధిలోని దిద్దిపూడి గ్రామంలోని 15వ వార్డు అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆ వార్డు కౌన్సిలర్ నల్లమోతు శైలజ సురేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పౌష్టిక పదార్థాలు సక్రమంగా అందిస్తున్నారా గర్భిణీ స్త్రీలకు చిన్నారులకు బాలామ ఋతం పంపిణీ ఏ విధంగా జరుగుతుందని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ నల్లమోతు శైలజ సురేష్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రంలోని సమస్యలు పరిష్కారాన్ని కృషి చేస్తానని విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారాలు అందించాలని, బాలమృతం, కోడిగుడ్లు సక్రమంగా అందించాలని ఆమె సూచించారు. అనంతరం అంగన్‌వాడీ సిబ్బంది కౌన్సిలర్ నల్లమోతు శైలజ సురేష్ దంపతులకు శాలువ ఆకప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది, పలువురు మహిళలు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**ప్రజాపక్షం/కొణిజర్ల :** మండల పరిదిలోని తనికెళ్ల లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ గడల కళావతి ప్రారంబించారు. మహిళాసమాఖ్య అధ్వర్యంలో ప్రారంబించిన కొనుగోలు కేంద్రానికి జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అదనపు సంచాలకురాలు ఆర్ జయశ్రీ హాజరయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కొనుగోలు కేంద్రాలను ప్రారంబించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులు ధాన్యం అమ్మేటప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు. ఏగ్రేడ్ సన్నరకం వరి ధాన్యం క్వింటాకు ధర రూ 2389, దొడ్డురకం అయితే క్వింటాకు రూ 2369 లు చొప్పున కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు. రైతులకు బస్తాలు, పట్టాలు పంపిణీచేస్తామని రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. కొనుగోలు కేంద్రానికి ధాన్యం తెచ్చేటప్పుడు రైతు ఆధార్‌కార్డు జీరాక్స్, పట్టాదారు పాసుపుస్తకం, బ్యాంకు ఖాతాపుస్తకం, ఐఎఫ్‌సి కోడ్, మొబైల్ నెంబర్, రైతుకు మొబైల్ లేనట్లయితే కుటుంబసబ్యుల మొబైల్ నెంబర్, వ్యవసాయ అధికారినుంచి సాగుధృవీకరణ పత్రం ముందుగా తీసుకుంటే ధాన్యం కొనుగోలును సులభంగా ఆన్‌లైన్ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం శ్రీనివాసరావు, మండల ఏపిఎం చిన్న వెంకటేశ్వర్లు, సిసి చంద్రశేఖర్, సిపిఐ కొణిజర్ల మండల కార్యదర్శి గడల భాస్కర్‌రావు, లేడిబోయిన సైదులు, బాసా వెంకటేశ్వర్లు, రైతులు, మహిళాసమాఖ్య సబ్యులు తదితరులు పాల్గొన్నారు.



# కౌలు రైతుల మొక్కజొన్న కొనుగోలు చేయాలి

## బారాస ఆధ్వర్యంలో ఆందోళన



**ప్రజాపక్షం/చింతకాని :** కౌలు రైతులు సాగుచేసిన మొక్కజొన్న కౌలు రైతు పేరుతోనే కొనుగోలు చేయాలని పట్టాదారు కు అనుసంధానం చేయవద్దని బిఆర్ఎస్ చింతకాని మండల పార్టీ ఆధ్వర్యంలో చింతకాని తహసీల్దార్ కార్యాలయం ఎదుట గురువారం పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. ఈ సందర్బంగా పార్టీ జిల్లా నాయకులు మంకెన రమేష్ మాట్లాడుతూ మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లో ఎకరాకు 26 క్వింటాళ్లే కొనుగోలు చేస్తున్నారని దిగుబడి ఎకరాకు 40 క్వింటాళ్ళు వస్తే ప్రభుత్వం 26 క్వింటాళ్లు కొనుగోలు చేస్తే మిగిలిన 14 క్వింటాళ్ళు ఎవరికి అమ్మాలో దిక్కుతోచని పరిస్థితిలో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారన్నారు. అలాగే కౌలు రైతులు తమ పంట అమ్మాలంటే భూయజమాని వచ్చి వేలిముద్ర వేయాలనే నిబంధన చాలా ఇబ్బందికరంగా ఉందన్నారు. కొందరు భూయజమానులు అమెరికాలో ఉండటం , ఇతర ప్రాంతాల్లో ఉన్నారని కౌలు రైతుకు ఇది ప్రమాదకర అంశం అని తక్షణమే ఈ నిబంధన తొలగించాలని, క్వింటాళ్ళ లేకుండా రైతు పండించిన మొక్కజొన్న మొత్తం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల కపట ప్రేమ చూపుతుందని వ్యవసాయ శాఖ మంత్రి సొంత జిల్లాలో మొక్కజొన్న రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం వెంటనే మొక్కజొన్న రైతుల ఇబ్బందులను పరిష్కరించి వెంటనే కొనుగోలు చేయాలని లేని పక్షంలో బారాస ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ బాబ్జీప్రసాద్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు వెంకటరామారావు, మాజీ వైస్ ఎంపీపీ గురిజాల హనుమంతరావు, మాజీ ఎంపీపీ పొనుగోటి రత్నాకర్, నాయకులు గడ్డం శ్రీను, నన్నక కోటయ్య, పిన్నెల్లి శ్రీను,జలగబోయిన కృష్ణ, నన్నక గోవిందరావు, నన్నక నర్సింహారావు, తిరుమలాపురం, కోమట్లగూడెం సర్పంచులు చాపలమడుగు వీరబాబు, పరిశుద్ధరావు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**ప్రజాపక్షం/ బోనకల్ ః** మొక్కజొన్న కొనుగోలు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలైమందని, మొక్కజొన్న రైతులను తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ జెడ్పి చైర్మన్ లింగాల కమల్‌రాజు డిమాండ్ చేశారు. గురువారం బోనకల్ తహశీల్దార్ కార్యాలయం ముందు బిఆర్ఎస్ ఆధ్వర్యంలో బోనకల్ మండల రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రెవెన్యూ గ్రామంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. కనీస మద్దతు ధర రూ.2400 అందే విధంగా చూడాలని, ఎకరానికి 26క్వింటాళ్లు కొనాలి అనే నిబంధన ఎత్తివేసి రైతు పండించిన ప్రతి గింజ కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. గత కేసిఆర్ ప్రభుత్వంలో కరోనా సమయంలో కూడా ప్రతి రెవెన్యూ గ్రామంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. రైతు పక్షపాతి అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందని అన్నారు. ముందుగా మొక్కజొన్న రైతుల సమస్యలను పరిష్కరించాలని తహశీల్దార్‌కు వినతిపత్రాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బానోతు కొండ, మండల రైతు నాయకులు వేమూరి ప్రసాద్, మండల కార్యదర్శి నాగేశ్వరరావు, మండల నాయకులు పారా ప్రసాద్, కాకాని శ్రీనివాస్, గద్దల వెంకటేశ్వర్లు, నరేష్, కొనకంచి నాగరాజు, బంధం నాగేశ్వరరావు, మల్లికార్జున్‌రావు, ఎనమద్ది శ్రీనివాస్, మాజీ సర్పంచ్ జెర్రిపోతుల రవీంద్ర, రామకృష్ణ, రాజారావు, కంచర్ల అచ్చయ్య, గుడిద శ్రీరామ్, చంటి పాల్గొన్నారు.



# స్మార్ట్ టెక్నాలజీలతో విద్యార్థుల వినూత్న ప్రదర్శన

**ప్రజాపక్షం/సత్తుపల్లి:** మదర్ తెరిసా అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం బీటెక్ ఫైనల్ ఇయర్ ఈసీఈ విద్యార్థులు ఇన్నోవేటివ్ ప్రాజెక్టులతో ఎక్స్పోలో స్మార్ట్ టెక్నాలజీలతో విద్యార్థుల వినూత్న ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమాన్ని కళాశాల సెక్రటరీ, కరెస్పాండెంట్ చలసాని సాంబశివరావు, ప్రిన్సిపల్ డా. చలసాని హరికృష్ణ సంయుక్తంగా ప్రారంభించారు. ఎక్స్పోలో పది వినూత్న ప్రాజెక్టులను విద్యార్థులు ప్రదర్శించారు. అందులో రాస్ప్‌బెర్రీ పై, సి.ఎన్.ఎన్ ఆధారిత క్రాప్ డిసీజ్ డిటెక్షన్ సిస్టమ్ రైతులకు పంట వ్యాధులను గుర్తించే విధానాన్ని చూపించింది. ఐఓటీ ఆధారిత స్మార్ట్ మెడిసిన్ డిస్పెన్సర్ రోగులకు సమయానికి మందులు అందేలా రూపొందించారు. అలాగే ఎంబెడెడ్ సిస్టమ్ ఆధారిత బోర్‌వెల్ రిస్క్యూ సిస్టమ్‌తో బోర్‌వెల్‌లో పడిన వారిని గుర్తించి రక్షించే సాంకేతికతను వివరించారు. వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు ఈ ప్రాజెక్టులను పరిశీలించి విద్యార్థులను అభినందించారు. ఇలాంటి ప్రాజెక్టులు సాంకేతిక నైపుణ్యాలను పెంపొందిస్తాయని ప్రిన్సిపల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా. జి. ఉదయ్ కిరణ్ భార్గవ్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డా. ఎం.వి. రామచంద్రరావు, కిరణ్ భార్గవ్, ఐక్యు ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ ఎం వి రామచంద్ర రావు, ఈ.సీ.ఈ విభాగం కు చెందిన సీనియర్ ఆధ్యాపకులు బి. రవికుమార్, ఎస్కే. ఫైజుద్దీన్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, బోధ నేతర సిబ్బంది పాల్గొన్నారు.



# జర్మనీలో నర్సింగ్ ఉద్యోగాలకు అవకాశం

### -ఏప్రిల్ 30 దరఖాస్తులకు చివరి తేదీ

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్ కామ్) ద్వారా జర్మనీలో నర్సింగ్ ఉద్యోగాలకు అర్హులైన అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్లు జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన నర్సింగ్ అభ్యర్థులకు విదేశీ ఉద్యోగ అవకాశాలు కల్పించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. మొత్తం 90 ఖాళీలు ఉన్నాయని ఏప్రిల్ 30 లోపు దరఖాస్తులు సమర్పించాలని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు జులై ఎనిమిది నుంచి 17 వరకు ఇంటర్వ్యూలు నిర్వహించబడతాయని తెలిపారు. జీఎన్ఎం, బియస్సి నర్సింగ్ పూర్తి చేసిన అభ్యర్థులు అర్హులని, వయస్సు 22 నుంచి 38 సంవత్సరాల మధ్య ఉండాలని, జీఎన్ఎం అభ్యర్థులకు కనీసం మూడేళ్ల అనుభవం ఉండాలని తెలిపారు. అదేవిధంగా నర్సింగ్ కౌన్సిల్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి అన్నారు. ఎంపికైన అభ్యర్థులకు జర్మన్ భాషలో బి1 స్థాయి వరకు శిక్షణ అందించబడుతుందని ఏ2 స్థాయిలో 70 శాతం మార్కులు సాధించిన వారు తదుపరి దశకు అర్హులు అవుతారని తెలిపారు. బి1 లేదా బి2 స్థాయి జర్మన్ భాష సర్టిఫికెట్ కలిగిన అభ్యర్థులను ఫాస్ట్‌ట్రాక్ కార్యక్రమంలో పరిగణిస్తారని పూర్తి చేసిన తర్వాత జర్మనీలో ఉద్యోగ నియామకం జరుగుతుందని తెలిపారు.కనీస వేతనం గుర్తింపు పొందే వరకు 2,300 యూరోలు (సుమారు రూ.2.2లక్షలు) గుర్తింపు అనంతరం 2,800 యూరోలు (సుమారు రూ.3లక్షల వేతనం నెలకు అందిస్తారని తెలిపారు. అదనంగా వసతి, ఆరోగ్య బీమా వంటి సదుపాయాలు కల్పించబడతాయన్నారు. మరిన్ని వివరాలకు 9440051581, 9440049645, 9440052081 నెంబర్లను సంప్రదించాలన్నారు. germanytriplewin2025@gmail.comకి ఏప్రిల్ 30లోపు దరఖాస్తులు పంపవచ్చునని జిల్లా ఉపాధి అధికారిణి తెలిపారు.

# మైనార్టీ యువత దరఖాస్తు చేసుకోవాలి

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** తెలంగాణ ప్రభుత్వం కార్మిక ఉపాధి శిక్షణ కర్మాగారాల శాఖ క్రింద రిజిస్టర్ అయినా తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్ కామ్) విదేశాలలో ఉపాధి అవకాశాల కోసం మైనార్టీ నిరుద్యోగ యువత నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి మహ్మద్ ముజాహీద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆస్ట్రేలియాలో వెల్డర్, స్ప్రే పెయింటర్, ప్యానెల్ బీటర్, కార్ మెకానిక్, ఓమన్ దేశంలో డైరెక్టర్ స్టడీస్ డెలివరీ, చీఫ్ ప్రాజెక్ట్స్, టెక్నికల్ ఆఫీసర్, క్లాత్ క్లీనర్ (లాండ్రీ స్టాఫ్), అగ్రికల్చర్ ఇంజనీర్, కోకోనట్ హార్వెస్టర్, కాంక్రీట్ త్రీడి ప్రింటర్ ఆపరేటర్, అగ్రికల్చర్ వర్కర్ ఉద్యోగాలు ఉన్నాయని తెలిపారు. జర్మనీలో రిజిస్టర్ జనరల్ నర్స్, ట్రాన్స్‌మిషన్ లైన్ టెక్నిషియన్, ఎలక్ట్రిషియన్ ఉద్యోగాలకు, ఖాతర్, దోహాలో రిజిస్టర్ నర్స్ (మెయిల్, ఫిమెల్) ఉద్యోగాలకు, గ్రీస్ దేశంలో హౌజ్ కీపింగ్, వెయిటర్, బార్టెండర్స్, కుక్, హోటల్ రిసెప్షనిస్ట్ (ఫిమెల్), స్పా థెరఫిస్ట్స్ (ఫిమెల్), ఎలక్ట్రిషియన్ అండ్ మెయింటెనెన్స్, ప్లంబర్, లైఫ్ గార్డ్స్ (స్విమింగ్ ఫుల్), గార్డెనర్ అండ్ క్లీనర్, బెల్ బాయ్స్, ఫిషర్ మ్యాన్ ఉద్యోగాలు ఉన్నాయని తెలిపారు. అర్హత కలిగిన మైనార్టీ అభ్యర్థులు విద్యార్హత, ధృవీకరణ పత్రాలతో తమ దరఖాస్తులను కలెక్టరేట్‌లోని మైనార్టీ సంక్షేమ కార్యాలయంలో సమర్పించాలన్నారు. మరిన్ని వివరాలకు 9704003002ను సంప్రదించాలన్నారు.

# బోనకల్ గ్రామ అభివృద్ధికి తోడ్పాటునందించాలని భట్టికి వినతి



**ప్రజాపక్షం/ బోనకల్ ః** మండల కేంద్రం బోనకల్ గ్రామ అభివృద్ధికి తోడ్పాటునందించాలని డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్కకు గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి, ఉపసర్పంచ్ కొండ విజ్ఞప్తి చేశారు. బోనకల్ మండల కేంద్రంలోన రైతు వేదికలో అమ్మఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం విద్యార్ధులకు సైకిళ్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్కను మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రాన్ని అందచేశారు. బోనకల్ మండల కేంద్రంలో ప్రమాదాలు జరగకుండా రింగ్ ఏర్పాటు చేయాలని, సైడ్ డ్రైన్లు, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని, 24 గంటలు ప్రభుత్వ ఆసుపత్రిగా విస్తరించాలని, గ్రామంలోని మట్టి రోడ్లను సిసి రోడ్లుగా మార్చాలని, బోనకల్ చెరువు కట్టకు రక్షణ గోడ ఏర్పాటు చేయాలని, రైల్వే బ్రిడ్జి కింద ప్రమాదాలు జరగకుండా మెట్లను ఏర్పాటు చేయాలని, ఆర్వోబిపై లైటింగ్‌ను ఏర్పాటు చేయాలని తదితర సమస్యలను పరిష్కరించాలని భట్టిని కోరారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం సర్పంచ్, ఉపసర్పంచ్ ఆధ్వర్యంలో డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్కను సన్మానించారు.

# సబ్‌సెంటర్ ఏర్పాటుకు స్థల పరిశీలన

### - ప్రజాపక్షం కథనానికి స్పందన




**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** మొక్కజొన్న కొనుగోలులో ఖమ్మం రూరల్ మండల రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ప్రజాపక్షంలో కొనుగోలు కష్టాలు శీర్షికన ప్రచురితమైన కథనానికి అధికారుల స్పందించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టి ఆదేశాల మేరకు వ్యవసాయశాఖ, ఏదులాపురంసొసైటీ అధికారులు కలిసి ఆరెకోడులో సబ్ సెంటర్ ఏర్పాటుకు అనువైన స్థలాన్ని పరిశీలించారు. ఆరెకోడు, ముత్తగూడెంరోడ్డు పక్కన సబ్ సెంటర్ ఏర్పాటు చేస్తే రైతులకు గణనీయంగా ఉపశమనం కలుగుతుందని అధికారులు అభిప్రాయపడ్డారు. త్వరలోనే సంబంధిత శాఖల అనుమతులు పూర్తి చేసి, సబ్ సెంటర్ ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయనున్నట్లు అధికారులు తెలిపారు. రైతులు సమస్యలపై అక్షర రూపంలో వెలుగులోకి తీసుకువచ్చిన ప్రజాపక్షానికి రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా రేగా కాంతారావు జన్మదిన వేడుకలు

### -శుభాకాంక్షలు తెలిపిన మాజీ జెడ్‌పిటిసి కామిరెడ్డి శ్రీలత



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** సారపాక గ్రామ పంచాయితీలో బిఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షులు కొనకంచి శ్రీను అధ్యక్షతన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర మాజీ ప్రభుత విప్, పిన పాక మాజీ శాసన సభ్యులు రేగా కాంతారావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బూర్గంపాడు మండల మాజీ జెడ్‌పిటిసి కామి రెడ్డి శ్రీలత కేక్ కట్ చేసి రేగా కాంతారావుకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల వర్కింగ ప్రెసిడెంట్ జలగం జగదీష్, బిఆర్‌టియూ యూనియన్ అధ్యక్షులు సాని కొమ్ము శంకర్‌రెడ్డి, టౌన్ అధ్యక్షులు కొనకంచి శ్రీను, టౌన్ యూత్ అధ్యక్షులు సోములక్ష్మీ చైతన్యరెడ్డి, తాళ్లగొమ్మూరు సర్పంచ్ గుమ్మడి కృష్ణవేణి, మండల నాయకులు చల్లకోటి పూర్ణచందర్‌రావు, బిట్రా సాయిబాబ, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అనుబంధ సంఘ నాయకులు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## పోటు రంగారావుపై దేశ ద్రోహం కేసుపై సీపీఐ(ఎంఎల్)మాస్ లైన్ ఆగ్రహం



**ప్రజాపక్షం/కారేపల్లి:** సింగరేణి మండలంలో సీపీఐ(ఎంఎల్)ప్రజాపంధా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావుపై దేశ ద్రోహ కేసు నమోదు చేసి, ఈనెల 22న ఎన్ఐఏ విచారణ పిలవ డాన్ని సీపీఐ(ఎంఎల్)మాస్ లైన్ సింగరేణి మండల కార్యదర్శి గుమ్మడి సందీప్ సిగ్గుచేటు చర్యగా ఖండించారు. ప్రశ్నించే గొంతుకలను అణచివేయడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని విమర్శించారు. అనంతరం ఖమ్మం డివిజన్ కార్యవర్గ సభ్యులు గుగులోతు తేజ నాయక్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంపై అనుమానం వ్యక్తం చేస్తూ, నోటీసులు వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్ర మంలో నాయకులు రావుల నాగేశ్వరరావు, పుల్లకాని సత్తిరెడ్డి, ధరావత్ సక్రు నాయక్, భూక్య నాగరాజు, గుగులోతు లచ్చు, రాము, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రేగా జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/అశ్వాపురం:**సీతారామపురంలోని మానవ వృద్ధాశ్రమం నందు గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్య క్షులు, పినపాక మాజీ శాసన సభ్యులు రేగా కాంతారావు జన్మదిన సందర్భంగా మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వృద్ధులకు పాలు, పండ్లు పంపిణీ చేసి, అనంతరం వారి చేతుల మీదుగా కేక్ కట్ చేసి రేగాకి జన్మదిన శుభా కాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో అశ్వాపురం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోడి అమరేందర్ యాదవ్, మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి, సీనియర్ నాయకులు దైదా నారాయణరెడ్డి, సూదిరెడ్డి గోపిరెడ్డి, నేలపట్ల సత్యనారాయణరెడ్డి, చిలక వెంకట రామయ్య, మండల యువజన అధ్యక్షులు గద్దాల రామకృష్ణ, నెల్లిపాక సర్పంచ్ మంద్రు రామకృష్ణ, నెల్లిపాక మాజీ సర్పంచ్ గొర్రె ముచ్చు వెంకటరమణ, ఆనందాపురం ఉప సర్పంచ్ దేవన బోయిన మహేష్, ముత్యాల నరసింహారావు, గొర్రెముచ్చు వెంకటరమణ, మంగళగిరి రామకృష్ణ, మందా హుస్సేన్, శెట్టిపల్లి శేఖర్, మురికిపూడి అశోక్, పాల్గొన్నారు.

## నరసింహారావు దంపతులను పరామర్శించిన సాబీర్ పాషా



**ప్రజాపక్షం/జూలూరుపాడు :** ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన జూలూరు పాడు మండలం వెంగన్నపాలెం గ్రామానికి చెందిన మార్కాపూర్ నరసింహారావు అంజలి దంప తులను గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ కార్యదర్శి ఎస్కె షాబీర్ పాషా వారి నివాసానికి వెళ్లి పరామర్శిం చారు. ఈ సందర్భంగా మార్కాపురి నరసింహారావు ధైర్యంగా ఉండాలని త్వరగా కోలుకోవా లని ఆకాంక్షించారు. వారి వెంట సీపీఐ మండల సహయ కార్యదర్శి ఎస్కె నాగుల్ మీరా, ఏఐవైఎఫ్ జిల్లా సహయ కార్యదర్శి ఎస్కె చాంద్ పాషా, నీలాల ప్రదీప్ పరామర్శించారు.

## నేడు ఆయూష్ ఉచిత మెడికల్ క్యాంప్

**ప్రజాపక్షం/భద్రాచలం :** ప్రజాపాలనప్రగతి ప్రణాళికలో భాగంగా శుక్రవార ం స్థానిక ఏరియా ఆస్పత్రిలో ఉచిత ఆయుష్ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఈ సందర్భంగా ఉదయం 6 గం. నుండి 7.30 గం. వరకు యోగాప్రదర్శన ఉంటుంది. అనంతరం ఆయుర్వేదం, హోమియో, యునానీ వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నారు. పట్టణ,పరిసర ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయూష్ వైద్య సేవలు జిల్లా బాధ్యులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

# కులవృత్తుల పరిరక్షణకు ఐఖ్యంగా పోరాడాలి

**- మేర సంఘం సంక్షేమం కోసం సిపిఐ నిరంతరం కృషి**
**- సమిష్టి ఉద్యమాలతో హక్కుల సాధన**
**- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా**



**ప్రజాపక్షం/ కొత్తగూడెం :** కుల వృత్తుల పరి రక్షణకు వృత్తిదారులు ఐఖ్యంగా పోరాడాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా పిలుపునిచ్చారు. గురువారం కొత్తగూడెం పట్టణ పరిధిలోని ప్రగతినగర్‌లో గల మేర సంఘం కార్యాలయంలో నిర్వహించిన సంఘ సమావేశానికి ఆయన ముఖ్యాతిథిగా హాజరై మాట్లాడారు. ఎంఎల్ఏ కూనంనేని సాంబశివ రావు అసెంబ్లీలో, బయటా వృత్తిదారుల సమ స్యలపై నిరతంరం గళమెత్తుతున్నారని, ఆయన నాయకత్వంలో వృత్తిదారుల అభ్యున్న తికి పార్టీ నిరంతరం పోరాటాలు చేస్తుందని చెప్పారు. మారుతున్న కాలనీకి అనుగుణంగా కులవృత్తిలు అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నా యని, రెడీమేడ్ దుస్తుల వెల్లువతో కుట్టు పనికి ఆధరణ తగ్గిందని, తద్వారా ఉపాధి కోల్పోతు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పూర్వ గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో కీలకపాత్ర పోషిం చిన మేర కులస్తులు నేడు ఆధునిక సాంకేతి కత అందుబాటులో లేక ఆర్థికంగా వెనుకబడు తున్నారని తెలిపారు. ప్రభుత్వం స్పందంచి వీరికి ఆధునిక కుట్టు యంత్రాలు, ఎంబ్రాయి డరీ మిషన్లు కొనుగోలు కోసం రుణాలు అందించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు యూనిఫాంలు, ఇతర ప్రభుత్వ దుస్తులు కుట్టే బాధ్యతను మేర సంఘాల వారికే ఇవ్వాలన్నారు. కార్మికల రక్షణ కోసం ప్రత్యేకసంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ప్రతీ దర్జీకి ఉచిత బీమా, పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. సిపిఐ ఎల్ల ప్పుడూ వృత్తిదారుల పక్షాన ఉంటుందని, హక్కుల సాధన కోసం చేసే పోరాటాల్లో మేర సంఘానికి వెన్నుదన్నుగా నిలుస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు మేడిశెట్టి శ్రీనివాస్, యేలేష్ రామ గిరి మల్లేష్, కిరణ్ తదితరులతో పాటు సిపిఐ పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య, నాయ కులు గెదాద్దు నగేష్, నేరెళ్ల రమేష్, మాచర్ల శ్రీనివాస్, కార్పొరేటర్లు బండి నర్సింహా, దుర్గయ్య, బొంకూరి పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వనజీవి రామయ్య చిత్ర బృందానికి సన్మానం



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్య జీవిత చరిత్ర ఆధారంగా రూపొందిన వనజీవి రామయ్య లఘు చిత్రం తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్టాత్మక గద్దర్ అవార్డు గెలుచుకుంది. ఈ సందర్భంగా గురువారం ఖమ్మం నగరంలోని భక్తరామదాసు కళాక్షే త్రంలో జరిగిన కార్యక్రమంలో చిత్ర బృందాన్ని సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మేయర్ పునుకొల్లు నీరజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రం సింగ్ లు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలం గాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గద్దర్ అవా ర్డును వనజీవి రామయ్య లఘుచిత్రానికి ప్రక టించడం ఎంతో అభినందనీయమన్నారు. వన జీవి రామయ్య చిత్రం సమాజానికి మంచి సందేశాన్ని అందిస్తూ విశేష గుర్తింపు పొందిం దన్నారు. ఈ సందర్భంగా చిత్రాన్ని ప్రద ర్శించి, బృందాన్ని ఘనంగా సన్మానించారు. వాసవీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వనజీవి రామయ్య సతీమణి జానకమ్మకు లక్ష రూపా యల ఫిక్స్‌డ్ డిపాజిట్‌ను అందజేశారు.

## డిహెచ్‌పిఎస్ రాష్ట్ర మహాసభల గోడ ప్రతులు ఆవిష్కరణ

**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు లోని దళిత హక్కుల రెండవ రాష్ట్ర మహా సభలు పోస్టర్ ఆవిష్కరణ గురువారం జరిగింది. ఈ నెల 17, 18 తేదీ లలో వరంగల్ మహానగరంలో జరుగుతున్న నేపథ్యంలో కల్లూరు లోని గోడ ప్రతులను ఆవిష్కరించిన అనంతరం జిల్లా నాయకులు తడికమళ్ళ యోబు, యంగల ఆనందరావులు మాట్లాడుతూ తరతరాలుగా అణచి వేత, అంటరానితనం, వివక్షత, దోపిడి పీడనాల కింద నలిగిపోతున్న అట్టడుగు వర్గాలైన అశేష శ్రామిక కులాల అభ్యున్నతే లక్ష్యంగా ఆవిర్భ వించింది. దళిత హక్కుల పోరాట సమితి సమాజంలో తరతరాలుగా అంటరానితనం అనే అవమానియా దురాచారానికి అత్యంత దారు ణంగా బలైపోతున్న దళితులను సామాజిక ఆర్థిక రాజకీయ ఆధిప త్యాన్ని ప్రశ్నించే అణిచివేతలను ఎదిరించి సమానత్వాన్ని సాధించేం దుకు సంఘటితంగా చైతన్యవంతంగా చేయుటకు ప్రధాన లక్ష్యంతో దళిత సామాజిక దృక్పథంతో తెలంగాణ రాష్ట్ర రెండవ మహాసభలు ఈ నెల 17, 18 తేదీల్లో జరుగు మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేము రాంబాబు, కాంతయ్య, పుల్లమ్మ, అక్కమ్మ, యశోద, అంజలి తదితరులు పాల్గొన్నారు.



# జనగణనకు ముమ్మర ఏర్పాట్లు

**-రెండు దశల్లో కార్యాచరణ**
**-2027 జనవరిలో సమగ్ర జనగణన**
**-తహశీల్దార్ దారా ప్రసాద్**



**ప్రజాపక్షం/పాల్వంచ:** మండల పరిధి గ్రామీణ ప్రాంతంలో 2026 జనగణన ఏర్పాట్లు వేగవంతం చేస్తున్నట్లు తహశీల్దార్ దారా ప్రసాద్ తెలిపారు. గురువారం ప్రజాప క్షంతో ఆయన మాట్లాడుతూ పూర్తిగా పేపర్ లెస్‌గాం డిజిటల్‌గా ఉంటుంద న్నారు. మొదటి దశలో 800 జనభా ప్రాతిపదికన బ్లాకులు ఏర్పాటు చేస్తామని దీనితో భౌతి కంగా నిర్ధారణ జరుగుతుందని తెలిపారు. అనంతరం డిజిటల్ మ్యాపింగ్‌తో యాప్‌లో ఫీడింగ్ ప్రక్రియ కొనసాగుతుందని చెప్పారు.దీనికి గాను మొత్తం 78 బ్లాకులుగా విభజించామని 53 మంది ఉపాధ్యాయులను ఎమ్యునరేటర్లుగా, 9 మంది ప్రధానోపాధ్యా యులను సూపర్‌వైజర్లుగా నియమించామ న్నారు.

**ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యేక యాప్:**

ప్రభుత్వ ఉద్యోగులతో పాటుగా సాంకేతిక విద్యపై అవగాహన కలిగిన ప్రతీ ఒక్కరికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక యాప్‌తో వెసులు బాటు కల్పించినది. యాప్‌ను డౌన్‌లోడ్ చెసు కొన్న ఉద్యోగులు, ఇతరులు స్వతహాగా తమ సమాచారాన్ని అప్లోడ్ చేసుకోవచ్చని తెలి పారు.జనగణన డిజిటల్ మ్యాపింగ్ యాప్‌లో సంక్షిప్త సమాచారం ఫీడ్ అవుతుందని పేర్కొ న్నారు. దీనికి ప్రతీ ఒక్కరు సహకరించాలని కోరారు.

# పోరాటాలకు శ్రీకారం చుట్టిన మహోన్నత నేత సిఆర్

**- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా**



**ప్రజాపక్షం/ కొత్తగూడెం :** దేశంలో భూ పోరాటాలకు శ్రీకారం చుట్టి నిరుపేదలకు జీవనోపాధి కల్పించిన చంద్ర రాజేశ్వరరవు చిరస్మరణీ యులని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా అన్నారు. సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కమ్యూనిస్టు పార్టీ పితామహుడు సిఆర్ వర్ధంతి గురువారం కొత్తగూడెంలోని శేషగిరి భవన్‌లో ఘనంగా జరిగింది. తొలూత ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళ్ల ర్పించారు. అనంతరం జరిగిన సభలో సాబీర్ పాషా మాట్లాడుతూ జమీందారీ కుటుంబంలో జన్మించి కమ్యూనిస్టు సిద్ధాంతాలకు ఆకర్షి తులై తన యావదాస్తినీ పేదలకు పంపిణీ చేసిన గొప్ప వ్యక్తి అని కొని యాడారు. పేదలకు భూమి దక్కితేనే దేశాభివృద్ధి సాధ్యమని విశ్వసించి దేశవ్యాప్త భూ పోరాటాలకు నాంధీ పలికారన్నారు. మహిళలపై దాడులు, అరాచకాలు అరికట్టేందుకు, ఉద్యమాలను అణిచి వేసే ప్రభు త్వాలకు అడ్డుకట్ట వేసేందుకు ఆరు దశాబ్దాల క్రితమే ఆయన జనసేవా దళ్ ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. రోజురోజుకూ పెరుగుతున్న ఆర్థిక అంతరాలు, మతోన్మాదం దేశానికి ప్రమాదకరంగా మారిందని ఆందో ళన వ్యక్తం చేశారు. కేంద్రలోని మోడి ప్రభుత్వ విధానాలు దేశ భవిష్య త్‌కు ప్రమాద కర సంకేతాలు ఇస్తోందని, ప్రస్తుత ప్రభుత్వం ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి పాలన సాగిస్తోందని విమర్శించారు. సుదీర్ఘ కాలం పాటు పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఉన్నప్పటికీ అత్యంత సామాన్య మైన జీవితాన్ని గడిపి నిరాడంబరకు మారుపేరుగా సిఆర్ నిలిచారని చెప్పారు. నేటి రాజకీయ వాతావరణంలో ఆయన విలువలు, క్రమశి క్షణ ఎంతో అవసరమని, ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వ హించడమే సిఆర్‌కు ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జల్లా కార్యవర్గ సభ్యులు ఎస్‌కే ఫహీమ్, జిల్లా సమితి సభ్యులు వంగ వెంకట్, రమణమూర్తి, భూక్యా శ్రీనివాస్, నేరెళ్ల రమేష్, పార్టీ ప్రజా సంఘాల నాయకులు యూసుఫ్, బోయిన విజయ్ కుమార్, జర్పుల ఉపేందర్, జహీర్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఆస్పత్రులను తనిఖీ చేసిన అడిషీనల్ డీఎంహెచ్‌ఓ

**- నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న ల్యాబ్ సీజ్**



**ప్రజాపక్షం/జూలూరుపాడు:** వైద్య ఆరోగ్య అధికారి, డిప్యుటీ డీఎంహె చ్‌ఓ డాక్టర్ సైదులు గురువారం జూలూరుపాడు మండల కేంద్రంలోని ప్రైవేట్ ఆసుపత్రులు, రక్త పరీక్ష కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో ప్రభుత్వ నిబంధనలు, చట్టపరమైన ప్రమా ణాలు పాటిస్తున్నారా అనే విషయాలను పరిశీలించారు. వైద్యపరంగా ఎలాంటి అర్హత లేకుండా వచ్చిరాని వైద్యం చేస్తున్నట్లు అధికారుల దృష్టిలో ఉన్నట్లు సమాచారం. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మెడి కల్ క్లినిక్‌లు నడుపుతూ ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడితే చట్టపర చర్యలు తప్పవని డిప్యుటీ డీఎంహెచ్‌ఓ సైదులు హెచ్చరించారు. ఆర్ ఎంపీ బోర్డులు పెట్టుకుని ఎంబీబీఎస్ స్థాయి పరిధి దాటి వైద్యం చేస్తే చట్టం ప్రకారం కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

**నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించిన ల్యాబ్ సీజ్...**

మండల కేంద్రంలోని పాప కొల్లు అడ్డరోడ్డులో నిబంధనలకు విరు ద్ధంగా నిర్వహిస్తున్న రక్త పరీక్ష కేంద్రాన్ని (ప్రైవేట్ మెడికల్ ల్యాబ్) జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారులు సీజ్ చేశారు. ముందుగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ డిప్యుటీ డీఎంహెచ్ సిబ్బందితో ఓ ఆర్ఎంపి వైద్య శాలను తనిఖీ చేయగా స్థాయికి మించి వైద్యం చేస్తు న్నట్టు గుర్తించారు. తక్షణమే రక్త పరీక్ష కేంద్రాన్ని పరిశీలించి నిబంధ నలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న ల్యాబ్‌ను సీజ్ చేస్తున్నట్టు నోటీసు అందజేశారు. దీనికి సంబంధించి డిప్యుటీ డీఎంహెచ్‌ఓ మాట్లాడుతూ మండల కేంద్రంలోని కొంతమంది ఆర్ఎంపీలు నిబంధనలకు విరు ద్ధంగా అధిక మోతాదుల వైద్యం నిర్వహిస్తున్నట్టు మా దృష్టికి వచ్చిం దని నిబంధనలకు విరుద్ధంగా వైద్యం నిర్వహించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు.

## నేటి నుండి అంగన్వాడీలలో పోషన్ పక్వాడ్ కార్యక్రమం



**ప్రజాపక్షం/కామేపల్లి:** నేటి నుండి గ్రామ స్థాయిలో పోషణ పక్వాడా కార్యక్రమాలు షెడ్యూల్ ప్రకారం నిర్వహించడం జరుగుతుం దని కామేపల్లి సిడిపిఓ ఎన్ దయామని అన్నారు. ఈకార్యక్రమంలో ప్రభుత్వ విభాగాలు అన్ని సమన్వయంతో పని చేయాలని ఆమె అన్నారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ పంచాయితీ రాజ్, గ్రామీ ణాభివృద్ధి శాఖ, విద్యాశాఖ, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ, ఆయుష్, మహిళా సంఘాలు, గిరిజన సంఘాలు, గిరిజన సంక్షేమ శాఖ, గృహ నిర్మాణ శాఖ, మైనా రిటీ సంక్షేమ శాఖల సమన్వయంతో వారు గ్రామ స్థాయిలో జరిగే పోషణ పక్వాడా కార్యక్రమాలకి హాజరై, సంబంధిత అంశాలపై బాల బాలికల తల్లిదండ్రులకి అవగాహన కల్పిస్తారని ఆమె అన్నారు.

## నిర్మాణ పనులు నిర్దిష్ట కాల వ్యవధిలో పూర్తి చేయాలి: కలెక్టర్



**ప్రజాపక్షం/ కొత్తగూడెం :** యంగ్ ఇండియా ఇంటిగ్రే టెడ్ పాఠశాల పనులు నిర్దిష్ట కాల వ్యవధిలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సూచించారు. గురువారం పాఠశాల పను లను కేటాయించిన స్థలంలో జరుగుతున్న పనులను సమగ్రంగా పరిశీలించారు. లెవలెంగ్ పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. మ్యాప్ అధారంగా భవనాల రూపకల్పన, విభాగాల వారీగా ఏర్పాటు చేయనున్న సదుపాయాలపై సమీక్షించారు. పనులు సకాలంలో పూర్తి చేసి నాణ్యతా ప్రణాలతో అప్పగించాలన్నారు. పనుల నివేదికలు అందించాలని ఆదేశించారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా అత్యుత్తమ సౌకర్యాలతో పాఠశాల నిర్మాణం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## ఆవాస విద్యాలయాల్లో లోపాలు

### -కలెక్టర్ ఆగ్రహం.. షోకాజ్ నోటీస్ జారీ



**ప్రజాపక్షం/ కొత్త-గూడెం :** అవాస విద్యాలయాల్లో తారస పడ్డ లోపాలపై కలెక్టర్ అంకిత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురు వారం ఆయన పాతకొ త్తగూడెంలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆవాస విద్యాలయం, పట్టణ బాలుర యూఆర్ఎస్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యా ర్థుల చదువుల ప్రమాణాలు, ఆహార నాణ్యతపై, అపరిశుభ్రతపై అసం తృప్తి చెందిన ఆయన సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్టోర్ రూమ్‌లో సరుకుల కొరత, కిచెన్‌లో అపరిశుభ్రత లోపాలను గమనిం చిన అధికారులను నిలదీసారు. పర్యవేక్షణలో నిర్లక్ష్యం స్పష్టంగా కని పించడంతో సంబంధిత ఎంఈఓకు షోకాజ్ నోటీస్ జారీ చేయాలని ఆదేశించారు. విద్యార్థుల సంక్షేమం, బోధన ప్రమాణాల విషయంలో నిర్లక్ష్యం సహంచబోమని కలెక్టర్ స్పష్టం చేశారు.

## బజ్యతండాలో సీసీ రోడ్డు శంకుస్థాపన



**ప్రజాపక్షం/కారేపల్లి:** బజ్యతండా గ్రామ పంచాయితీ పరిధిలోని ఆర్అండ్‌బి రోడ్డు నుండి స్మశాన వాటిక వరకు మంజూరైన సీసీ రోడ్డు పనులను సర్పంచ్ వాంకుడోత్ హనుమంతరావు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్దే లక్ష్యంగా పని చేస్తానని, ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. గ్రామాభివృద్ధిలో అందరూ భాగ స్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ బి మోహనరావు, పంచాయితీ సెక్రటరీ ధారావత్ జ్యోతి, కార్యకర్తలు అజ్మీర ప్లేమా నాయక్, అజ్మీర రవి, అజ్మీర నారాయణ, అజ్మీర సురేష్, అజ్మీర రాజేష్, అజ్మీర కిషోర్, హట్కర్ రాంబాబు, బానోత్ చందర్, అజ్మీర చిట్టిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ డంపింగ్ హౌస్‌కు నూతన విద్యుత్ ట్రాన్స్ఫర్మర్



**ప్రజాపక్షం/జూలూరుపాడు :** మండల పరిధి లోని అనంతారం గ్రామపంచాయతీ నందు మిషన్ భగీరథ డంపింగ్ హౌస్ కొరకు విద్యుత్ శాఖ వారు ప్రత్యేకంగా పవర్ లైన్‌తో నూతన ట్రాన్స్ఫర్మర్ ను ఏర్పాటు చేశారు. అనం తారం గ్రామపంచాయతీ నందు డిఎంఎఫ్‌టి ద్వారా నల్లగొండ బోడు పంచాయితీ, గాంధీనగర్ పంచాయతీలకు మిషన్ భగీరథ ప్రాజెక్టు నీళ్ల డంపింగ్ ద్వారా పంపు చేసేందుకు 90 వేల లీటర్ల సంప్ హౌస్ నిర్మాణం చేశారు. ఈ పనులు తుది దశకు చేరుకున్నాయి. ఈ సంపు హౌస్ ద్వారా నీళ్లు పంప్ చేయడానికి రెండు 12హెచ్‌పి మోటార్లను వాడనున్నారు. పంప్ హౌస్ ల వద్ద విద్యుత్ సరఫరా లో అంత రాయం కలిగి నీటి పంపి ఆగిపోకుండా ఉండేందుకు డంపింగ్ హౌస్ ల వద్ద సపరేట్ ట్రాన్స్ఫర్మర్ ను ఏర్పాటు చేసినట్లు విద్యుత్ శాఖ ఏడిఈ ఎం రవికుమార్ తెలిపారు. ఈ నూతన విద్యుత్ ట్రాన్స్ఫర్మర్‌నూతన విద్యుత్ ట్రాన్స్ఫర్మర్ కు సర్పంచ్ కొబ్బరికాయ కొట్టి ట్రాన్స్ఫర్మర్ ను ఆన్ చేశారు. మిషన్ భగీరథ ఏఈ కిషోర్ మాట్లాడుతూ 90 వేల లీటర్ల సంప్ పనులు తుది దశకు చేరుకున్నాయని, త్వరలోనే నీటిని నల్లబండ్లబోడు, గాంధీనగర్ పంచాయతీలకు మోటర్ల ద్వారా నీటి నీ పంపు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏడిఈఎం రవికుమార్, ఏ ఈ జి ప్రవీణ్, లైన్మెన్ లు భాస్కర్, నాగరాజు డంపింగ్ హౌస్ సూపర్వైజర్ సుబ్బారావు, గ్రామస్తులు ఉన్నారు.

## మూడు నెలల బియ్యం సత్వరమే తరలించాలి

### సివిల్ సప్లై డీయం శ్రీలత



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** జిల్లాలోని ప్రభుత్వ చౌక దుకాణాలకు మూడు నెలల బియ్యం తర లింపు సత్వరమే పూర్తి చేయాలని జిల్లా సివిల్ సప్లై మేనేజర్ పి.శ్రీలత సూచించారు. మండల కేంద్రం లోని సివిల్ సప్లై మండల లెవల్ స్టాక్ పాయింట్ ను గురువారం ఆకస్మికంగా తనీఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. స్టాక్ ను తనీఖీ చేశారు. బియ్యం తరలింపు గురించి గోడౌన్ ఇంచార్జీ ను వివరాలు అడిగి తెలుసుకు న్నారు. అదే సమయంలో జరుగుతున్న పాడైనా పంచదార వేలం పాటను పరిశీలించారు. నేలకొండపల్లి మండల లెవల్ స్టాక్ పాయింట్ లో పాడైన 50.13 క్వింటాల పంచాదార ను వేలం పాటను సోమయ్య అనే వ్యక్తి కిలో రూ.6 చొప్పున వేలం పాటలో కైవసం చేసుకు న్నారు. ఈ సందర్భంగా జిల్లామేనేజర్ మాట్లాడారు. జిల్లాలోని అన్ని మండల లెవల్ స్టాక్ పాయింట్ లలో ఉన్న పాడైన పంచదార ను వేలం పాట నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ చౌక దుకాణాలకు మూడు నెలలకు సంబంధించిన బియ్యం ను సకాలంలో పంపించే ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఇప్పటికే దాదాపు పూర్తి కావచ్చిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి సివిల్ సప్లై గోడౌన్ ఇంచార్జీ లక్ష్మణ్, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఆలస్యం మధుసూధనరావు లు ఉన్నారు.

## సంఘ విద్రోహ శక్తులకు దూరంగా ఉండాలి



**ప్రజాపక్షం/పినపాక:** సంఘ విద్రోహ శక్తు లకు దూరంగా ఉండాలని ఏడూళ్లబయ్యారం సీఐ వి వెంకటేశ్వరరావు అన్నారు. గురు వారం ఉప్పాక గ్రామ పంచాయితీ ఎర్రగుం టలో ఏడూళ్లబయ్యార పోలీస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రామోత్సవం కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లా డుతూ సంఘ విద్రోహ శక్తులకి ఎలాంటి మద్దతు ఇవ్వకూడదుని, సన్మార్గంలో నడుస్తూ చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేసే వారికి ఎలాంటి సహాయ సహకారాలు చేయకూడదని తెలిపారు. స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విద్య మాత్రమే ఎంత పేద వారి నైనా ఉన్నత స్థానాలకి చేర్చుతుందని, పిల్లలని విద్యకి దూరంగా చేయొద్దన్నారు. ఈసంద ర్భంగా స్థానికంగా ఉంటూ ఒడిదుడుకులను అధిగమించి బాగా చదువుకుంటున్న కొంత మందిని కమ్యూనిటీ నుండి గుర్తించి వారిని ఆదర్శంగా తీసుకోవాలని మిగతా వారికీ తెలు పుతూ శాలువాతో సన్మానించారు. అక్కడ పిల్లలకి చదువు చెబుతున్న శాంతి టీచర్‌ని ప్రత్యే కంగా అభినందించారు. పిల్లలకి కావాల్సిన పలకలు, నోట్ బుక్స్, పెన్స్, పెన్సిల్స్ స్టేషనరీ సామానులు ఇచ్చిన, పోలీస్ వ్యవస్థ వారికి మద్దతుగా ఉందని తెలపడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో ఏడూళ్లబయ్యారం ఎస్ఐ సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరూ స్వచ్ఛభారత్ నినాదంతో పనిచేయాలి




**ప్రజాపక్షం /చుంచుపల్లి :** పర్యావరణ పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో గురువారం చుంచుపల్లి మండలంలో పర్యావ రణ పరిరక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఐక్య తల్లిదండ్రుల సంఘం అధ్యక్షులు మారుతీ రత్నాకర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ స్వచ్ఛభారత్ నినాదంతో పని చేస్తూ అడవులను, అడవి జంతువులను కాపాడుకోవాలని, ప్రతి ఒక్కరూ జీవుల పట్ల ప్రేమను కలిగి ఉండాలని అన్నారు. అంతేకాకుండా జీవవైవిద్యాన్ని కాపాడడం తమ బాధ్యతగా గుర్తించాలని అన్నారు. జిల్లా జాయింట్ సెక్రె టరీ ఎస్‌కె. నయీమ్ మాట్లాడుతూ ప్రజలు స్వచ్ఛందంగా మొక్కలు నాటడం, ప్లాస్టిక్ వాడకం వీలైనంత తగ్గించుకో వడం ద్వారానే పర్యావరణాన్ని కాపాడగలమని అన్నారు. పొగవచ్చే విధంగా ఉండే మంటలు వెలిగించడం పట్టణాలలో మానుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చుంచు పల్లి మండల యువత పాల్గొన్నారు.

# ఆసుపత్రి నిర్మాణ నాణ్యతలో రాజీ పడొద్దు



డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క



ప్రజాపక్షం/ముదిగొండ : ఆసుపత్రి నిర్మాణం నాణ్యత లో రాజీ పడకుండా త్వరితగతిన పూర్తి చేయాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ముదిగొండ ప్రాథమిక హాస్పిటల్ ను 50 పడకల ఆసుపత్రి గా అప్ గ్రేడ్ చేసి నిర్మాణం కోసం రూ. 22 కోట్ల రూపాయలు మంజూరు చేసి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇటీవల శంకుస్థాపన చేసిన విషయం విధితమే. గురువారం ఆసుపత్రి భవనం నిర్మాణ పనులను భట్టి విక్రమార్క పరిశీలించారు. నిర్మాణ ప్రాంగణం మొత్తం ఆయన కలియతిరిగారు. పనులు జరుగుతున్న తీరును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిర్మాణం లో నాణ్యత ప్రమాణాలను పాటించాలని అధికారులకు సూచించారు. వారం వారం పనుల పురోగతి ప్రణాళికలు వేసుకుని త్వరితగతిన నిర్మాణ పనులు పూర్తి చేయాలని భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లు బుల్లెట్ బాబు, పసుపులేటి దేవేందర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొమ్మినేని రమేష్ బాబు, నాయకులు మీగడ శ్రీనివాస్ యాదవ్, మల్లెల అజయ్, ఉసికల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# హెల్త్ సబ్ సెంటర్ పూర్తి చేయరా సారూ..!



ప్రజాపక్షం/పెనుబల్లి: పల్లె దవాఖాన భవన నిర్మాణ పనులు అసంపూర్తిగా నిలిపివేయ డంతో దగ్గర్లోనే దవాఖాన వస్తుందన్న ఆశలపై నీళ్లు చల్లినట్లే అని స్థానిక ప్రజలు అసంతృప్తి వ్యక్తం అవుతుంది. పెనుబల్లి మండలంలోని వివిఎం బంజర్ పల్లెదవాఖాన భవన నిర్మాణ పనులు మధ్యలోనే ముగిసిపోయింది. టిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో పల్లె దవాఖానాలు భవనాలు నిర్మించి పల్లెల్లోనే వైద్య సేవలను అందిస్తూ పల్లె ప్రజలకు వైద్య సేవలను దగ్గరకు చేర్చే ప్రయత్నంలో పల్లెల్లో దవాఖానాలు నిర్మించి వైద్య సేవలను ప్రారంభించారు. ఈ క్రమంలో పెనుబల్లి మండలంలో 6 దవాఖానాలను నిర్మించి ప్రారంభించారు. పెనుబల్లి మండలంలో మేజర్ పంచాయతీ వివిఎం బంజర గ్రామంలో 16 లక్షల నిధులతో పల్లె దవాఖాన భవన నిర్మాణాన్ని చేపట్టారు. కానీ పల్లె దవాఖాన నిర్మాణ పనులు ప్రారంభించి ఏళ్ళు గడుస్తున్న నిర్మాణ పనులు సగంలో నిలిపివేసి పూర్తిస్థాయిలో నిర్మాణానికి నోచుకోలేదు. గుత్తేదారుడు పనులను మధ్య లోనే నిలిపివేసి చేతులు ఎత్తేయడంతో పల్లె దవాఖానకు గ్రహణం పట్టినట్లు అయింది. స్థానిక ప్రజలు చిన్నపాటి వైద్య సేవలకు దూర ప్రాంతాలు వెళ్లలేక ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయిస్తూ జేబులు ఖాళీ చేసుకుంటున్నారు. వైద్య సేవలకు స్థానిక ప్రజలకు దగ్గర చేసే విధంగా అసంపూర్తిగా నిలిచిపోయిన పల్లె దవాఖానను పూర్తిచేసి ప్రజలకు వైద్య సేవలను అందించాలని సంబంధిత అధికారులను కోరుతున్నారు.

# ప్రతి గ్రామంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి



ప్రజాపక్షం/వైరా: వైరా మండలంలో రైతులకు ఇబ్బంది కలగకుండా ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని వైరా మండల, పట్టణ బిఆర్ఎస్ ఆధ్వర్యంలో తహశీల్దార్ సురేష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు కట్టా కృష్ణార్జున్‌రావు,మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వైరా నియోజకవర్గం వ్యవసాయ ఆధారిత ప్రాంతమని వైరా రిజర్వాయర్ ఆయకట్టు పరిధిలో సుమారు 17500 హెక్టార్‌లలో వరి, మొక్కజొన్న సాగు చేస్తున్నారని, పండించిన పంటను కొనుగోలు చేసేందుకు ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి రైతులకు ఇబ్బంది లేకుండా చూసేందుకు పెద్ద ఎత్తున కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి రైతులకు ఇబ్బంది లేకుండా చూసేందుకు పెద్ద ఎత్తున కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ మాజీ సభ్యులు షేక్ లాల్‌మహ్మద్, పట్టణ అధ్యక్షులు అప్పం సురేష్, జిల్లా నాయకులు కామినేని శ్రీనివాసరావు, మాదినేని దుర్గాప్రసాద్, తన్నీరు నాగేశ్వరరావు, కౌన్సిలర్లు చిలకా చిన్న కోటయ్య, తాటిపూడి మాజీ సర్పంచ్ భద్రయ్య, ఉప సర్పంచ్ సత్యానందం, నూకల వాసు, మిట్టపల్లి కిరణ్‌కుమార్, కారుకొండ బోస్, గుజ్జర్లపూడి దేవరాజ్, నూకల ప్రసాద రావు, బొడ్డు రామకృష్ణ, విజయరాజు, కనకరత్నం, కొల్లా రాంబాబు, వీరన్న, బాబు తదితరులు పాల్గొన్నారు.

# జీవనశైలి వ్యాధులకు సహజ చికిత్సే ఉత్తమం

ఆయుర్వేద వైద్య నిపుణులు డాక్టర్ కనక లక్ష్మి





ప్రజాపక్షం/తిరుమలాయపాలెం : ఆయుర్వేద మరియు ప్రకృతి వైద్య కేంద్రాలు ప్రజల ఆరోగ్య సంరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నాయని ఆయుర్వేద ప్రకృతి వైద్య నిపుణులు డాక్టర్ గుంతేటి కనక లక్ష్మి తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆయుష్మాన్ ఆరోగ్య పరిరక్షణకై ప్రకృతి వైద్య ప్రయోజనాలపై తిరుమలాయపాలెం ప్రాథమిక పాఠశాలలో గురువారం విద్యార్థులకు ఆసనాలతో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రతి మనిషి ఆధునిక జీవనశైలితో పెరుగుతున్న మధుమేహం, రక్తపోటు, ఒత్తిడి, ఊబకాయం వంటి వ్యాధులను సహజ చికిత్స విధానాలతో నియంత్రించవచ్చని ఆమె పేర్కొన్నారు. ప్రకృతి వైద్యం ద్వారా శరీరానికి హాని కలగకుండా ఆరోగ్యాన్ని మెరుగుపర్చడం సాధ్యమవుతుందని చెప్పారు. యోగా, ధ్యానం, ఉపవాస చికిత్స, మట్టి చికిత్స, నీటి చికిత్స, సూర్య కిరణ చికిత్స వంటి పద్ధతులు శరీరాన్ని సహజ స్థితికి తీసుకువెళ్లి రోగనిరోధక శక్తిని పెంచుతాయని వివరించారు. ఆయుర్వేద వైద్యం శరీర దోషాలను సమతుల్యం చేస్తూ దీర్ఘకాలిక ఆరోగ్యాన్ని అందిస్తుందని తెలిపారు. రసాయన మందులపై ఆధారపడకుండా సహజ ఆహారం, నియమిత వ్యాయామం, నిద్రపద్ధతి పాటించడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని సూచించారు. ప్రకృతి వైద్య కేంద్రాల్లో అందించే చికిత్సలు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతతను కూడా అందిస్తాయని ఆమె అన్నారు. గర్భిణీ స్త్రీలు సాధారణ కాన్పులు అవ్వడం కోసం పౌష్టిక ఆహార నియమాలు తోపాటు వ్యాయామం ఫిజియోథెరపీ లాంటి ఆసనాలతో సాధారణ కాన్పు అయ్యే విధంగా గర్భిణీ స్త్రీలను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ప్రజలు ఆరోగ్య సమస్యలు తీవ్రమయ్యే ముందు సహజ వైద్యాన్ని ఆశ్రయిస్తే మంచి ఫలితాలు పొందవచ్చని డాక్టర్ గుంతేటి కనక లక్ష్మి పిలుపునిచ్చారు. ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ఆయుర్వేద, ప్రకృతి వైద్య కేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఆరోగ్యకరమైన జీవనశైలి ద్వారా సమాజం ఆరోగ్యవంతంగా మారుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వసంత కుమారి, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



ప్రజాపక్షం/ బోనకల్ : మండల పరిధిలోని మోటమర్రి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ మర్రి సురేష్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. గ్రేడ్ ఎ సన్నరకం క్వింటాకు రూ.2389, కామన్ గ్రేడ్ క్వింటాకు రూ.2369 మద్దత ధర లభిస్తుందని పేర్కొన్నారు. రైతులందరూ వరి కోతల అనంతరం ధాన్యాన్ని శుభ్ర పరిచి తేమశాతం 17 శాతం వచ్చే వరకు అరబెట్టుకుని కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి నాగినేని నాగసాయి, ఉపసర్పంచ్ బక్క కిరణ్, సహకార సంఘం కార్యదర్శి వనమా మల్లికార్జున్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# పెద్దగోపతి హైస్కూల్‌కు కంప్యూటర్లు వితరణ



ప్రజాపక్షం/కొణిజర్ల : మండల పరిధిలోని పెద్దగోపతి హైస్కూల్‌కు వాసిరెడ్డి ఉనికి తల్లితండ్రులు రిటైర్డ్ ప్రిన్సిపాల్ వాసిరెడ్డి శ్రీనివాసరావు, కృష్ణవేణి లెక్చరర్ గురువారం రెండు అధునాతన కంప్యూటర్లను వితరణగా అందించారు. గతంలో ఉనికి తాను పొదుపుచేసిన డబ్బులనుంచి 11 కంప్యూటర్లతో ల్యాబ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోపిల మార్కు మాట్లాడుతు పాఠశాలలో చైతన్యసారధి ట్రస్ట్, వాసిరెడ్డి ఉనికి ఆధ్వర్యంలో గత నాలుగు సంవత్సరాలుగా కంప్యూటర్ బోధకుడిని నియమించి విద్యార్థులకు కంప్యూటర్ విద్యను నేర్పిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు కంప్యూటర్ విద్యకు సహకరించిన వాసిరెడ్డి ఉనికి తల్లితండ్రులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శపాఠశాల చైర్మన్ , ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# కబడ్డీ పోటీలను జయప్రదం చేయండి



ప్రజాపక్షం/కొణిజర్ల : పెద్దగోపతిలో ఈనెల 12, 13, 14 తేదీల్లో జరగబోయే కబడ్డీ పోటీలను జయప్రదం చేయాలని పెద్దగోపతి హైస్కూల్ వ్యాయామ ఉపాధ్యాయుడు షేక్ రంజాన్ తెలిపారు. మండల పరిదిలోని పెద్దగోపతి హైస్కూల్‌లో గురువారం మనఊరు మన కబడ్డీ క్రీడాపోటీల కరపత్రాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె మార్కు చేతులమీదుగా ఆవిష్కరించారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా పెద్దగోపతిలో గ్రామీణ టోర్నమెంట్ క్రీడలను పెద్దగోపతి గ్రామపంచాయతీయూత్, ఊటుకూరు రంజిత్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జైభీమ్ కమిటి సభ్యులు నెరుసుల శ్రీను, మూడు సుద్దు, ఎస్‌కె నాగులమీరా, సుధీర్, నరసింహారావు, చింటూ, నాగరాజు, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ నివారణ, మానసిక ఆరోగ్యంపై అవగాహన



ప్రజాపక్షం/ మధిర మున్సిపాలిటీ : మధిర పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఎయిడ్స్ నివారణతో పాటు విద్యార్థుల మానసిక ఆరోగ్యం పెంపొందించేందుకు గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ బి.సాయిపృథ్వీరాజ్‌నాయక్, డాక్టర్ రామ్మోహన్‌రావు మాట్లాడుతూ కళాశాల ప్రిన్సిపాల్ రవీంద్రారెడ్డి మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి స్వభావం, వ్యాప్తి మార్గాలు, నిర్ధారణ పద్ధతులు, చికిత్స విధానాలపై విద్యార్థులకు వివరించారు. అలాగే విద్యార్థుల్లో మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడం, ఒత్తిడిని సమర్థవంతంగా ఎదుర్కోవడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జి.అరుణ, కెరీర్ గైడెన్స్ అండ్ సెల్ కోఆర్డినేటర్ ఎస్.ఇందిర, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వి.వెంకటేశ్వర్లు, హెల్త్ సూపర్వైజర్ లంకా కొండయ్య, ఇతర వైద్య సిబ్బంది, అధ్యాపకులు పాల్గొన్నారు.

# కోడి పందేల స్థావరంపై పోలీసుల దాడి

ప్రజాపక్షం/ మధిర : మధిర మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లి గ్రామశివారులో కోడి పందెల స్థావరంపై బుధవారం పోలీసులు దాడి చేశారు. మధిర టౌన్ ఎస్సై నవిత తెలిపిన వివరాల ప్రకారం మడుపల్లి గ్రామ శివారు చెరువు దగ్గరలో కోడి పందెలు ఆడుతున్న వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు స్థావరంపై దాడి చేసినట్లు తెలిపారు. కోడి పందెలు నిర్వహిస్తున్న 9మందిని అదుపులో తీసుకున్నట్లు, వారి నుండి రూ.11,590 నగదు, రెండు కోడి పుంజులు, రెండు కోడి కత్తులు, 9 ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. మధిర టౌన్ పరిధిలో ఎవరైనా కోడిపందెలు నిర్వహించినా పేకాట ఆడినా వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందని మధిర టౌన్ ఎస్సై నవిత హెచ్చరించారు.

# సిల్ట్ తీయాలని చైర్‌పర్సన్ కాపాకు కౌన్సిలర్ వినతి



ప్రజాపక్షం/వైరా: వైరా మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో ఉన్న వాసవి కళ్యాణ మండపం డ్రైన్‌తో పాటు మిగతా డ్రైనేజీలో పూర్తిస్థాయిలో సిల్ట్ తీయాలని వైరా మున్సిపల్ చైర్‌పర్సన్ కాపా చంద్రకళ మురళీకృష్ణకు 12వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత ప్రసాద్ వినతి పత్రం అందజేశారు. సిల్ట్ పూర్తిస్థాయిలో తీస్తే డ్రైనేజీకి ఎలాంటి ఇబ్బంది ఉండదు అని సిల్ట్ తీయకపోవడంతో నీరు నిల్వ ఉండటం జరుగుతుంది. అదే విధంగా వర్షాలు కురిసినప్పుడు డ్రైనేజీ నిండి నివాస గృహాల్లోకి వాటర్ వస్తున్నాయని ఈ సమస్యను పరిష్కరించాలని సునీత కోరారు. స్పందించిన మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ మాట్లాడుతూ సిల్ట్ తీపించేందుకు ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేసి క్లీన్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రామవరానికి యుద్ధ ప్రాతిపదికన నీటి సరఫరా చేపట్టాలి

**- పనుల పట్ల అధికారులు అలసత్వాన్ని వీడాలి**
**- మోటార్లు ఏర్పాటు చేసి నీటియద్దని నివారించాలి**
**- పైపులైన్ నిర్మాణాల వల్ల దెబ్బతిన్న రోడ్లకు మరమ్మత్తులు చేయండి**
**- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా**



**ప్రజాపక్షం/ కొత్తగూడెం :** రామవరం ప్రాంతానికి యుద్ధ ప్రాతిపదికన మంచినీల్లు అందించాలని, ప్రజల దాహార్తిని తీర్చడంలో అధికారులు ఏ మాత్రం నిర్లక్ష్యం వహించరాదని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా డిమాండ్ చేశారు. గురువారం రామవరంలో కిన్నెరసాని, మిషన్ భగీరథ పైపులైను పనులు, నూతన ట్యాంకులను సిపిఐ ప్రతినిధి బృంధంతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్బంగా పాషా మాట్లాడుతూ స్థానిక ఎంఎల్‌ఏ కూనంనేని సాంబశివరావు రూ.125 కోట్లతో మిషన్ భగీరథ పథకాన్ని మంజూరీ చేయించి ప్రజలకు నీటి కష్టాలు తీర్చాలనే ఉద్దేశ్యంతో ఉంటే అధికారులు అలసత్వం వల్ల పనులు నత్తనడకన సాగుతున్నాయని మండిపడ్డారు. తక్షణమే పనులు పూర్తి చేసి నూతన ట్యాంకు ద్వారా నీటిని సరఫరా చేయాలని, ఈ విషయంపై ఇప్పటికే ఎంఎల్‌ఏ అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. పాత కిన్నెరసాని ట్యాంకు ద్వారా సాయంత్రానికి నీళ్లను అందించాలని, అవాంతరాలు తలెత్తకుండా స్టాండ్‌బై మోటార్లు ఏర్పాటు చేయాలని సూచించారు. పైప్‌లైన్ల కోసం తవ్విన రోడ్లను వెంటనే మరమ్మత్తులు చేసి అసౌకర్యాన్ని తొలగించాలని అధికారులను కోరారు. ప్రతినిధి బృంధంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు మునిగడప వెంకటేశ్వర్లు, భూక్య శ్రీనివాస్, కార్పొరేటర్లు సుధాకర్ రాజు, మునిగడప పద్మ, ఎర్రబెల్లి శంకర్, నాయకులు మర్రి గోపి, యూసుఫ్ మాటేటి గోపాల్, నగేష్, రమేష్, అంకుష్, గంటాడి కోటేశ్వరరావు, దుర్గయ్య, నాగరాజు, శివ, రాజు, జగ్గు, చందు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు సముచిత వేతనాలు కల్పించాలి

**-ఐటిసి కాంట్రాక్ట్ కార్మికుల సమ్మెకు మాజీ జెడ్‌పిటిసి సంఘీభావం**




**ప్రజాపక్షం/బూర్గంపాడు:** ఐటిసి కాంట్రాక్ట్ కార్మికులకు సముచిత వేతనాలు కల్పించాలని బూర్గంపాడు మండల మాజీ జెడ్‌పిటిసి కామిరెడ్డి శ్రీలత అన్నారు. గురువారం సారపాక గ్రామ పంచాయితీలోని ఐటిసి పిఎస్‌పిడి కాంట్రాక్ట్ కార్మికుల జేఏసీ యూనియన్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్ష 15వ రోజుకు చేరుకుంది. ఈ దీక్షకు బిఆర్‌ఎస్ పార్టీ తరపున మాజీ జెడ్‌పిటిసి కామిరెడ్డి శ్రీలత సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ బూర్గంపాడు మండలంలోని ఐటిసి కర్మాగారంపై ఆధారపడి పరిసర ప్రాంతాల నుండి వేలాది మంది కార్మికులు జీవనం సాగిస్తున్నారని తెలిపారు. ప్రస్తుత వేతనాలతో జీవనం కొనసాగించడం కష్టసాధ్యమైందని పేర్కొన్నారు. 13వ వేతన ఒప్పందంలో జరిగిన అన్యాయాన్ని సరిదిద్దుతూ, 14వ వేతన ఒప్పందంలో కాంట్రాక్ట్ కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు సముచిత వేతనాలు కల్పిస్తే వారు మరింత నిబద్ధతతో పని చేసి కంపెనీ అభివృద్ధికి దోహదపడతారని అన్నారు. అన్ని యూనియన్లు ఏకమై కార్మికులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. బిఆర్‌ఎస్ పార్టీ తరపున సంపూర్ణ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో బిఆర్‌ఎస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, బిఆర్‌టియూ యూనియన్ అధ్యక్షులు సానికొమ్ము శంకర్‌రెడ్డి, టౌన్ అధ్యక్షులు కొనకంచి శ్రీను, యూత్ అధ్యక్షులు సోములక్ష్మీ చైతన్యరెడ్డి, తాళ్లగొమ్మూరు సర్పంచ్ గుమ్మడి కృష్ణవేణి, మాజీ ఎంపిటిసి దాసరి వెంకటరమణ, నాయకులు చల్లకోటి పూర్ణచందర్‌రావు, బానోత్ శ్రీను, బొబ్బిలి, పంగి సురేష్, ఆంజనేయులు, కార్యకర్తలు, అనుబంధ సంఘ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా సీఆర్ వర్ధంతి వేడుకలు

**-అమరుల ఆశయ సాధన కోసం పునరంకితం కావాలి**
**-భూపోరాటాలకు నాంధీ పలికిన నాయకులు చంద్రా**




**ప్రజాపక్షం/పాల్వంచ :** దేశవ్యాప్తంగా భూ పోరాటాలకు శ్రీకారం చుట్టి నిరుపేద కుటుంబాలకు జీవనోపాధి కల్పించిన చంద్రా రాజేశ్వరరావు ధన్యజీవి అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, అడుసుమిల్లి సాయిబాబ, వీసంశెట్టి పూర్ణచందర్‌రావు అన్నారు. స్థానిక సిపిఐ కార్యాలయం సిఆర్ భవన్‌లో సిపిఐ అగ్ర నాయకులు, మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి చంద్రా రాజేశ్వరరావు33వ, వర్ధంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ జమీందారీ కుటుంబంలో జన్మించిన చంద్రా రాజేశ్వరరావు కమ్యూనిస్టు ఉద్యమాలకు ఆకర్షితులై తన యావదాస్థిని పేదలకు పంపిణి చేసిన మహానీయుడని కొనియాడారు. పేదల చేతిలో భూమి ఉంటేనే దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని విశ్వసించిన ఆయన దేశవ్యాప్త భూపోరాటాలను నాందీ పలికారన్నారు. మహిళలపై దాడులు, అరాచకాలను, ఉద్యమాల అణిచివేతకు పూనుకొంటున్న పాలక ప్రభుత్వాలకు అడ్డుకట్ట వేసేందుకు ఉద్యమాలలో పాల్గొనే ప్రజలకు రక్షణ కల్పించేందుకు ముందు చూపుతో ఆరు దశాబ్దాల క్రితమే జన సేవాదళ్‌ను ఏర్పాటు చేసిన మహానేత అన్నారు. అమరుల ఆశయ సాధన కోసం ప్రతీ కార్యకర్త పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. పేద ప్రజల అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమించి అమరులైన నాటి నాయకులు చూపిన మార్గంలో పయనించి ప్రజా ఉద్యమాలను నిర్మించడమే వారికి మనమిచ్చే ఘనమైన నివాళి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్, జిల్లా సమితి సభ్యులు అన్నారపు వెంకటేశ్వర్లు, నిమ్మల రాంబాబు, నాయకులు కరీం, అల్లి వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, రామారావు, సంజీవరావు, సయ్యద్ ఇర్ఫాన్, లక్ష్మి, మణి, పద్మమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## బయోఫ్లాక్ శిక్షణ ప్రారంభం



**ప్రజాపక్షం/కూసుమంచి:** పాలేరు మత్స్య పరిశోధన స్థానం ఆధ్వర్యంలో భారత ప్రభుత్వం ఆర్థిక సహకారంతో బయోఫ్లాక్ విధానంలో చేపల సాగుపై 3 రోజుల నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. ఖమ్మం, సూర్యాపేట, వనపర్తి, జగిత్యాల జిల్లాల నుండి 25 మంది మత్స్య రైతులు, మత్స్యకారులు పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా బి శ్రీనివాసరావు మాట్లాడుతూ బయోఫ్లాక్ టెక్నాలజీ ద్వారా అధిక సాంద్రతలో చేపల పెంపకం చేసి ఎక్కువ ఆదాయం పొందవచ్చుని సూచించారు. మత్స్య పరిశోధన స్థానం అధిపతి డాక్టర్ ఎం శ్యామం ప్రసాద్ ఈ శిక్షణలో ఫ్లాక్ తయారీ, లాభ నష్టాలు, నీటి నాణ్యత, వ్యాధి నివారణ వంటి అంశాలను వివరించనున్నట్లు తెలిపారు. యంగ్ ప్రొఫెషనల్ భానోతు దివ్య బయోఫ్లాక్ సాగు ప్రాధాన్యతను వివరించగా, శాస్త్రవేత్త బి రవీందర్ వివిధ చేపల సాగుపై అవగాహన కల్పించారు. డాక్టర్ జి గణేష్, పి శాంతన్న మేత యాజమాన్యం, స్థల ఎంపిక, పోషక విలువలపై సూచనలు చేశారు. ఈసందర్భంగా హేచరీ యూనిట్, బయోఫ్లాక్ ట్యాంక్స్, సమీకృత సాగు విధానాలను రైతులకు ప్రత్యక్షంగా చూపించారు. ఈకార్యక్రమంలో డాక్టర్ కె అరుణ్ కుమార్, పిగ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**ఆర్టిజన్‌ల సమ్మెకు సంఘీభావం ప్రకటించిన సిపిఐ**



**ప్రజాపక్షం/పాల్వంచ :** ఆర్టిజన్‌ల న్యాయమైన కోరికలను వెంటనే పరిష్కరించాలని సిపిఐ పట్టణ, మండల కార్యదర్శులు అడుసుమిల్లి సాయిబాబ, వీసంశెట్టి పూర్ణచందర్‌రావులు డిమాండ్ చేశారు. స్థానిక కేటిపిఎస్ అంబేద్కర్ సెంటర్ సమీపంలో ఆర్టిజన్‌లు చేస్తున్న నిరవధి సమ్మె శిభిరాన్ని వారు గురువారం సంధర్శించి వారికి తమ సంపూర్ణ సంఘీభావాన్ని తెలిపారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రాన్ని పాలించిన మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ 23,667 మంది ఆర్టిజన్ కార్మికులను పర్మినెంట్ చెస్తామని జీవో పాస్ చేసి అనంతరం వెంటనే దొంగచాటుగా నమ్మక ద్రోహంతో తమకు అనుకూలమైన మరో కార్మిక సంఘాలతో కోర్టులో కేసు వేయించి కార్మికులకు తీరని అన్యాయం చేశారని ఆరోపించారు. దీనితో కేసిఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించటంలో కీలక పాత్ర వహించిన ఆర్టిజన్ కార్మికులు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావటానికి ఎంతో కృషి చేశారని తెలిపారు. నాడు ఆర్టిజన్‌లు చేస్తున్న సమ్మెకు మద్దతునిచ్చిన కాంగ్రెస్ నాయకులు నేడు ప్రభుత్వంలో కీలక పదవుల్లో ఉన్నారని అన్నారు. గతంలో ఆర్టిజన్‌లు చేస్తున్న న్యాయమైన సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ నేతలు నేడు అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వని స్థితిలో ఉన్నారని ఎద్దేవా వేశారు. విద్యుత్ కార్మికుల పట్ల విద్యుత్‌శాఖ మంత్రి తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడ్డారు. సమ్మె తీవ్రరూపం దాల్చక ముందే సంభంధిత శాఖ మంత్రి తక్షణమే స్పంధించి నిరవధిక సమ్మెకు దిగిన కార్మికులను చర్చలకు ఆహ్వానించి వారి సమస్యలకు పరిష్కారం చూపాలని సూచించారు. లేని యెడల అన్ని వర్గాల యూనియన్‌ల సహకారంతో సమ్మె ఉధృతం చేస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు నిమ్మల రాంబాబు, రామారావు, క్రిష్ణ, అల్లి వెంకటేశ్వర్లు, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయుడి ఓదార్యం...!



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** ప్రభుత్వ పాఠశాలలో వచ్చే ఏడాది నుంచి విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ ను అందించేందుకు ప్రభుత్వం కార్యచరణ ను రూపొందించారు. కానీ విద్యార్థుల పరిస్థితి ని అర్థం చేసుకుని స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సొంత ఖర్చుతో విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ ను అందిస్తున్నారు. ఖమ్మం జిల్లా, మండలం లోని కట్టుకాచారం ప్రభుత్వ పాఠశాల లో విద్యార్థులకు ముందస్తుగా బ్రేక్ ఫాస్ట్ పథకం ను ప్రవేశపెట్టారు. తల్లి దండ్రులు పనులకు తెల్లవారు జాము నుంచే వెళ్లటంతో విద్యార్థులు ఆకలి తో బడికి వస్తున్న విషయం ను గ్రహించిన స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామదాసు సొంత ఖర్చులతో 40 మంది విద్యార్థులకు ప్రతీ రోజు బ్రేక్ ఫాస్ట్ ను అందించే ఏర్పాట్లు చేశారు. విషయం ను తెలుసుకున్న మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులను అభినందించారు. ఇటీవల ఈసీఆర్ లో జిల్లా స్థాయిలో ప్రతిభ చూపి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న హెచ్ ఎం రామదాసును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఇటిక్యాల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మంత్రి పొంగులేటి పర్యటన



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నేలకొండపల్లి, కూసుమంచి మండలాలలో శుక్రవారం పర్యటించనున్నట్లు జిల్లా కాంగ్రెస్ నాయకులు కొడాలి గోవిందరావు తెలిపారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కూసుమంచి మండలం లో వెంకటాపురం లో ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం, చేగొమ్మ లో సోసైటీ గోదాం ప్రారంభం, కూసుమంచి క్యాంపు కార్యాలయం లో సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించనున్నట్లు తెలిపారు. నేలకొండపల్లి మండలం లోని కోనాయిగూడెం లో గురుకుల పాఠశాల భవనం మరమ్మతుల కు శంఖుస్థాపన చేస్తారు. రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ కాంగ్రెస్ నాయకురాలు పాకనాటి సంగీత ను అదే విధంగా ఇటీవల మృతి చెందిన సిలివేరు సీతారావమ్మ కుటుంబాన్ని పరామర్శించనున్నట్లు తెలిపారు. నేలకొండపల్లి లో సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేస్తారని తెలిపారు. మండలంలోని నాచేపల్లి, బైరవునిపల్లి, గువ్వలగూడెం, అప్పలనరసింహాపురం, కట్టుకాచారాం గ్రామాలలో పలు కార్యక్రమాలలో పాల్గొంటారని తెలిపారు. కావునా, కార్యకర్తలు, నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని పర్యటన ను విజయవంతం చేయాలని కోరారు.

## మనోహర్ కుటుంబాన్ని పరామర్శించిన సాబీర్‌పాషా

**- భౌతిక కాయానికి పూల మాలలు వేసి ఘన నివాళులు**



**ప్రజాపక్షం/పాల్వంచ :** సమైఖ్య జెన్‌కో ఎం.ఈ.ఎఫ్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు, కేటిపిఎస్ ఉద్యోగి 44వ, డివిజన్ పరిధిలో బంక మనోహర్ కుటుంబాన్ని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే. సాబీర్‌పాషా, కొత్తగూడెం మునిసిపల్ కార్పోరేషన్ మేయర్ మూడ్ గణేష్‌లు గురువారం పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం మనోహర్ అంతిమ యాత్రలో పాల్గొన్నారు. సాబీర్ పాషా వెంట 44వ, డివిజన్ కార్పోరేటర్ వీసంశెట్టి విశ్వేశ్వర్‌రావు, సిపిఐపట్టణ మాజీ కార్యదర్శి ఆదాము, మరియు కొత్తపల్లి సోమయ్య, బంక అన్వేష్, నందిగామ జయరాజు, ముస్లీం మైనారిటీ నాయకులు మస్తాన్‌వలి, అల్లి వెంకటేశ్వర్లు, నారపోగు నాగరాజు, మల్లెల గోపి తదితరులున్నారు.

